



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 281 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 17 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 281 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 17 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# వరల్డ్ రికార్డుకు రెడీ

## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు

- అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలనకు విశాఖ వెళ్లిన సీఎం చంద్రబాబు
- జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం
- ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి
- కార్యక్రమానికి ముందు మాక్ యోగా నిర్వహించాలని అధికారులకు సూచన



- విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగాంధ్ర కార్యక్రమంపై చంద్రబాబు సమీక్ష
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్: యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం"

వివరాలు 2లో..

### విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు విశాఖపట్నంలో పర్యటించారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ

వివరాలు 2లో..

## జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణం

- జగన్ పర్యటనలను అడ్డుకోవాలనుకుంటున్నారని అంబటి మండిపాటు
- జగన్ బందోబస్తు బాధ్యత పోలీసులదేనని వ్యాఖ్య
- చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని ఎద్దేవా




పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ అధినేత జగన్ పర్యటనలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోం దని మండిపడ్డారు. పోలీసుల వేధింపులను తట్టుకోలేక వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని... ఆయన కుటుంబసభ్యులను పరామర్శించేందుకు జగన్ వెళు తుంటే... ప్రభుత్వం పిచ్చి చేష్టలకు దిగుతోందని విమర్శించారు. జగన్ అసలు బయటకే రావద్దన్నట్టుగా పోలీసుల వైఖరి ఉందని అన్నారు.

జగన్ బందోబస్తు ఏర్పాటు బాధ్యత పోలీసులదేనని.... జగన్ పర్యటించొద్దని అనడం కరెక్ట్ కాదని అంబటి చెప్పారు. జగన్ పర్యటనల సందర్భంగా హింస సృష్టించేందుకు చంద్రబాబు, లోకేశ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని... ఆయన రాజకీయాలకు తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు.

### ప్రధాని నరేంద్ర మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- భారతీయులందరికీ దక్కిన గౌరవమన్న ప్రధానమంత్రి
- ఇరుదేశాల మైత్రికి ఈ పురస్కారం అంకితమని వ్యాఖ్య
- భారత్-సైప్రస్ బంధం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని పర్యటన



పెన్ పవర్ డెస్క్:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం సైప్రస్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్

వివరాలు 2లో..

### అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి



- అమెరికాలో మరోసారి కాల్పుల ఘటనతో ఉద్రిక్తత
- ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్‌లో దారుణం
- వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో ఆదివారం రాత్రి ఈ ఘటన
- ఎనిమిది నెలల చిన్నారితో పాటు ముగ్గురు మృతి చెందినట్లు నిర్ధారణ
- ఇద్దరికి గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- ఘటనపై వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు దర్యాప్తు

వివరాలు 2లో..

### చంద్రబాబు గారూ జూనియర్ ఎన్టీఆర్ ఇక రాడు కదా... లోకేశ్ కు బాధ్యతలు అప్పగించండి

- చంద్రబాబు, లోకేశ్ ఎంఐఎం అధినేత అసద్ తీవ్ర వ్యాఖ్యలు
- టీడీపీలో జూనియర్ ఎన్టీఆర్ అంశాన్ని లేవనెత్తిన ఒవైసీ
- నారా లోకేష్ నాయకత్వ పటిమపై అసదుద్దీన్ సందేహాలు
- బీజేపీతో చంద్రబాబు పొత్తును విమర్శించిన ఎంఐఎం చీఫ్
- ఏపీ రాజకీయాల్లో ఒవైసీ కామెంట్స్‌తో కొత్త చర్చ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల నుంచి విరమించు కుని, ఆయన కుమారుడు, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కు బాధ్యతలు అప్పగించాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన సూచన చేశారు. ఆదివారం రాత్రి కర్నూలు జిల్లా

వివరాలు 2లో..

### ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

- కొలకలూరులో సెర్ప్ ఆధ్వర్యంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు
- కోటి రూపాయల విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన పొన్నెకంటి కుటుంబం
- ప్రభుత్వంపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న మంత్రి మనోహర్



పెన్ పవర్ డెస్క్:తెనాలి మండలం కొలకలూరు గ్రామ పంచాయతీలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (సెర్ప్-ఎంఎస్ఎంఈ) అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన కుటుంబం తరపున 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా, ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.

వివరాలు 2లో..

### చంద్రబాబు తరచూ వాడే హెలికాప్టర్ లో సాంకేతికలోపం... పర్యటన రద్దు చేసుకున్న కేంద్ర మంత్రి

- కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఏపీ పర్యటనలో అవాంతరం
- తిరుపతి నుంచి కృష్ణపట్నం వెళ్లే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య
- సీఎం చంద్రబాబు కూడా ఇదే హెలికాప్టర్ వినియోగం



పెన్ పవర్ డెస్క్: కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. ఆయన ప్రయాణించాల్సిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో కృష్ణపట్నం పర్యటన రద్దు అయింది.

వివరాలు 2లో..

### మంత్రి నారా లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైంది

గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



- సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరన్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్
- 'తల్లికి వందనం' పథకంతో ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరిశాయి
- ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం
- ఏడాదిలోనే రూ.10,091 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ
- జగన్ రెడ్డి పాలనలో సంక్షేమం పేరుతో సంక్షోభమే మిగిలిందన్న ఎమ్మెల్యే

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మళ్లీ అదే టీం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరొకసారి ఐప్యాక్ పై ఆధారపడుతున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. ఈసారి కూడా ఐ ప్యాక్ టీంతో నే ఎన్నికలకు వెళ్లాలని ఆయన నిర్ణయించినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకుని తనకు అప్పగించడమే కాకుండా ఎప్పటికప్పుడు నివేదికలను అందించడానికి ఐ ప్యాక్ టీం ను తిరిగి యాక్టివ్ చేయాలని వైఎస్ జగన్ నిర్ణయించారు. ఈ మేరకు గత ఎన్నికల్లో పనిచేసిన వారిని ఈసారి కూడా వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. మరోసారి సర్వేలకు రెడీ అవ్వాలని ఐ ప్యాక్ టీంను ఆదేశించినట్లు తెలిసింది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత ఐప్యాక్ కార్యాలయాన్ని కూడా తీసి వేశారు.

**నివేదికలు అందాలంటే...**

అయితే తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. జనంలో మంచి ఊపు ఉందని, అయితే ఫీల్డ్ లెవెల్ లో తనకు ఖచ్చితమైన సమాచారం తెలియాలంటే ఐ ప్యాక్ టీం అవసరాన్ని గుర్తించిన జగన్ మరోసారి దానిని రంగంలోకి దించాలని నిర్ణయించారని తెలిసింది. త్వరలోనే ఐ ప్యాక్ టీం తిరిగి ఆంధ్రప్రదేశ్ లో కార్యక్రమాలను ప్రారంభిస్తుందని కూడా పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు 2019లో అధికారాన్ని తెచ్చిపెట్టిన ఐ ప్యాక్ సంస్థ మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత దుకాణం మూసివేసింది. ఈ సంస్థ బీహార్ కు చెందిన ప్రశాంత్ కిషోర్ దే అయినప్పటికీ ఆయన 2019 ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన బీహార్ రాజకీయాలకు పరిమితమయ్యారు. దీంతో ఐప్యాక్ సంస్థలో పనిచేసిన వారు దానిని నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికలకు కూడా వైఎస్ జగన్ మరోసారి గెలిచేందుకు ఐప్యాక్ సంస్థను కొనసాగించారు. ఐప్యాక్ సంస్థకు రుషిరాజ్ నేతృత్వం వహించారు.

**మళ్లీ రుషిరాజ్ నేతృత్వంలోనే?**

తిరిగి రుషిరాజ్ నేతృత్వంలోనే ఐ ప్యాక్ సంస్థ పనిచేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. జనాభా గణన మొదలు కానుండటంతో పాటు 2027లో ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో జమిలి ఎన్నికల నేపథ్యంలో ఐ ప్యాక్ ను త్వరగానే రంగంలోకి దించాలని వైఎస్ జగన్ భావిస్తున్నార. ఎప్పటి లాగానే ఐ ప్యాక్ సంస్థ అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ, సోషల్ మీడియాలో ప్రచారం వరకూ అంతా తానే చేసుకునేలా ఒప్పందం కుదుర్చుకునే అవకాశాలున్నాయని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఒక్కోసారి వైఫల్యాలు ఉంటాయని, అది జనం మనసులను అంచనా వేయడంలో తప్పు అయినా, దాని అవసరం తమకు ఉందని గుర్తించిన జగన్ తిరిగి ఐ ప్యాక్ ను రెడీ చేస్తున్నట్లు తెలిసింది.

**ఏడాది కావడంతో...**

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మారి ఏడాది పూర్తి కావస్తుండటంతో ప్రస్తుతం సోషల్ మీడియా తనకు ప్రధానం కావడంతో ఇటు వైసీపీ సోషల్ మీడియాకు తోడు ఐ ప్యాక్ సంస్థ కూడా ఉంటే ఇంకొంత ప్రయోజనం ఉంటుందని జగన్ భావించి వారితో చర్చలు జరిపినట్లు తెలిసింది. త్వరలోనే అంటే రెండు మూడు నెలల్లో ఐ ప్యాక్ సంస్థ తిరిగి వైసీపీ కోసం తిరిగి ఆంధ్రప్రదేశ్ లో పనిచేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. జగన్ కూడా ఇక జిల్లాలను పర్యటిస్తుండటంతో పాటు పాదయాత్ర చేయాలన్న ఆలోచన కూడా ఉండటంతో ఐ ప్యాక్ ను రంగంలోకి దించితే మరింతగా జనానికి చేరువయ్యేందుకు ఉపయోగపడుతుందని జగన్ భావించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి

అగ్రరాజ్యం అమెరికాలో మరోమారు నెత్తురోడిం ది. ఉన్మాదుల తుపాకుల తూటాలకు అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా యి. తాజాగా, ఉటా రాష్ట్రంలో జరిగిన ఓ పండుగలో చెలరేగిన కాల్పుల బీభత్సం, పసికందుతో సహా ముగ్గురిని బలిగొంది. ఈ దారుణ ఘటనతో యావత్ అమెరికా ఉలిక్కిపడింది, తుపాకీ సంస్కృతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

వివరాల్లోకి వెళితే, ఉటా రాష్ట్రంలోని వెస్ట్ వ్యాలీ సిటీలో గల సెంటెనియల్ పార్క్‌లో ఆదివారం రాత్రి 'వెస్ట్‌ఫెస్ట్' పేరిట జరుగుతున్న వార్షిక కార్నివాల్ ఆనందోత్సాహాల మధ్య ఈ విషాదం చోటుచేసుకుంది. కార్నివాల్ రైడ్‌ల సమీపంలో ఈ ఘాతుకం జరిగినట్లు తెలుస్తోంది. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనను ధృవీకరిస్తూ, తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించారు. "సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి. పలువురు బాధితులు ఉన్నారు" అని పోలీసులు తమ పోస్టులో పేర్కొన్నారు.

ఈ అమానుష కాల్పుల్లో 8 నెలల పసికందు ఎజ్రా పంతలియోన్, 20 ఏళ్ల పాల్ తాహి, 21 ఏళ్ల ఏంజెలికా చావెజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను హుటాహుటిన సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, రెండు వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ కాల్పులకు దారి తీసి ఉండవచ్చని, ఇది ప్రతీకార చర్యగా జరిగిన గ్యాంగ్ సంబంధిత దాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. "ఇది యాదృచ్ఛికంగా జరిగిన దాడి కాదు,

నిర్దిష్ట వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు" అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

అగ్రరాజ్యంలో నిత్యకృత్యంగా మారిన తుపాకీ హింసకు ఈ ఘటన మరో చేదు నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫిలడెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో జరిగిన సామూహిక కాల్పుల ఘటనలు మరవకముందే ఉటాలో ఈ దారుణం చోటుచేసుకోవడం గమనార్హం. పౌరుల భద్రత, తుపాకుల నియంత్రణపై అమెరికాలో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# వరల్డ్ రికార్డుకు రెడీ

- మొదటి పేజీ తరువాయి

అని చంద్రబాబు వెల్లడించారు.

"ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.

## మంత్రి నారా లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైంది

తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి మారుపేరుగా నిలుస్తోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. పాఠశాలలు తెరిచిన తొలిరోజే 4.81 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.718.95 కోట్లు జమ చేశామని, విద్యార్థులకు స్కూల్ కిట్లు, బ్యాగులు అందించామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఇది సాధ్యమైందని, ఇది ఒక రికార్డు అని కొనియాడారు.గత వైసీపీ ప్రభుత్వం పిల్లలను చదివించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, ఈ పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులందరినీ చదివించాలని ప్రోత్సహిస్తున్నారని నసీర్ అహ్మద్ వివరించారు. 'తల్లికి వందనం' పథకాన్ని వైసీపీకి మరణశాసనంగా ఆయన అభివర్ణించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 'అమ్మఒడి' కింద రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తే, తమ కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 'తల్లికి వందనం' కోసం రూ.10,091 కోట్లు కేటాయించిందని వివరించారు.

ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, కొందరు ఐదుగురు పిల్లలున్న తల్లులకు రూ.65,000, ఒక కుటుంబంలో 12 మంది పిల్లలకు రూ.1,56,000 కూడా జమ చేశామని నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్కరికే పరిమితం చేసి మోసం చేసిందని ఆరోపించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు 'పీ4' విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. ' గతంలో కేవలం 42 లక్షల మందికే 'అమ్మఒడి'అందిందని, తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. మైనార్టీలకు కూడా కూటమి ప్రభుత్వంలో 54 శాతం అధికంగా ప్రయోజనం కలిగిందని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం విధ్వంసం నుంచి నేడు అభివృద్ధి వైపు పయనిస్తోందని, సూపర్ సిక్స్ హామీల అమలుతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- మొదటి పేజీ తరువాయి

ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను ప్రధాని మోదీ అందుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిందని, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక సంబంధాలకు, సోదరభావానికి, వసుధైక కుటుంబం అనే భావనకు నిదర్శనమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ పురస్కారాన్ని అందుకున్న అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, సైప్రస్ ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును భారత్-సైప్రస్ దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ గుర్తింపు ఇరు దేశాల శాంతి, భద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సు వంటి అంశాలపై పరస్పర నిబద్ధతను మరింతగా పటిష్టం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

భవిష్యత్తులో భారత్-సైప్రస్ మధ్య క్రియాశీల భాగస్వామ్యం సరికొత్త శిఖరాలకు చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలు తమ పురోగతిని బలోపేతం చేసుకోవడమే కాకుండా, ప్రపంచంలో సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తాయని ఆయన తెలిపారు.ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ చేరుకున్నారు. లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదరంగా స్వాగతం పలికారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన భారత్, సైప్రస్ సంబంధాలలో ముఖ్యమైన ప్రగతికి దోహదం చేస్తుందని, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాలలో కలిసి పనిచేసే అవకాశాలు మరింతగా పెరుగుతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సైప్రస్ పర్యటన ముగించుకున్న అనంతరం, ప్రధాని మోదీ కెనడాకు వెళతారు. అక్కడ జీ7 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత క్రొయేషియాకు వెళ్లనున్నారు.

## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో చేపట్టనున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా జరగనున్న ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్కే బీచ్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు... యోగా దినోత్సవం కోసం చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని విశాఖ జిల్లా కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని సమన్వయం చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమం జరిగే రోజు ఉదయం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు ఈ మాక్ యోగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం చేసిన ఏర్పాట్ల గురించి కూడా సీఎం ఆరా తీశారు. ఆర్కే బీచ్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌కు వెళ్లి అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## చంద్రబాబు గారూ జూనియర్ ఎన్టీఆర్ ఇక రాడు కదా... లోకేశ్ కు బాధ్యతలు అప్పగించండి

- మొదటి పేజీ తరువాయి

ఆదోనిలో జరిగిన ఒక బహిరంగ సభలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదోనిలో జరిగిన సభలో ప్రసంగించిన అసదుద్దీన్ ఒవైసీ, ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు నాయుడు గారూ, మీకు చెబుతున్నా, మీరు లోకేశ్ భవిష్యత్తును (రాజకీయంగా) నాశనం చేస్తున్నారు. మీ తర్వాత ఎలాగైనా మీ కొడుకే కదా (వారసుడిగా) బాధ్యతలు స్వీకరిస్తాడు... జూనియర్ ఎన్టీఆర్ రాడు కదా? మీరు లోకేశ్ ను గందరగోళంలో పడేస్తున్నారు" అని ఒవైసీ అన్నారు.చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేస్తూ, "మీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు 5 సంవత్సరాలు పనిచేశారు. అది చాలు. ఇప్పుడు మీ కుమారుడి విషయం చూసుకోండి (బాధ్యతలు అప్పగించండి)" అని ఒవైసీ వ్యాఖ్యానించారు.

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

- మొదటి పేజీ తరువాయి

సోమవారం నాడు తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కొలకలూరు గ్రామానికి చెందిన పొన్నెకంటి సువర్చల శశికిరణ్ కుటుంబ సభ్యులు తమ పొన్నెకంటి పోతురాజు ట్రస్ట్ పేరు మీద సుమారు కోటి రూపాయలు విలువ చేసే ఎకరం భూమిని ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిని సెర్ప్ అధికారులకు మంత్రి మనోహర్ సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా దాతల సేవా నిరతిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, కొలకలూరు గ్రామాభివృద్ధికి తమ కుటుంబం తరపున ఈ చిన్న చేయూత (రూ.10 లక్షలు) అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందనడానికి ఇటువంటి భూదానాలు, విరాళాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ద్వారా కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, అవసరమైన నైపుణ్య శిక్షణ కూడా అందించి, తయారైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి ఎగుమతులను ప్రోత్సహిస్తామని మంత్రి వివరించారు. కొలకలూరును రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ శ్రీమతి సంజనా సింహా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తరచూ వాడే హెలికాప్టర్ లో సాంకేతికలోపం...

- మొదటి పేజీ తరువాయి

ఈ హెలికాప్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన జిల్లా పర్యటనల కోసం తరచుగా వినియోగిస్తుండటం గమనార్హం. ఈ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఇతర వీవీఐపీలు ఉపయోగించే హెలికాప్టర్ల భద్రత, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డీజీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆయన తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టు సందర్శనకు వెళ్లాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌ను ఏర్పాటు చేశారు. అయితే, తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక సమస్య ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు.

ఈ విషయాన్ని కేంద్రమంత్రి భద్రతా సిబ్బందికి తెలియజేశారు. ప్రయాణానికి సురక్షితం కాదని భావించడంతో, పీయూష్ గోయల్ తన కృష్ణపట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరిగి వెళ్లారు.

## విమాన ప్రమాదంలో మృతి చెందిన విజయ్ రూపానీకి నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహాన్ని డీఎన్ఏ పరీక్షల ద్వారా అధికారులు గుర్తించారు. లండన్‌లో ఉంటున్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు వెళ్తుండగా విజయ్ రూపానీ ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. అంతకుముందు రెండుసార్లు... మే 19న, జూన్ 5న ఆయన లండన్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. మూడో ప్రయత్నంగా జూన్ 12న బయలుదేరిన ఆయనకు అదే చివరి ప్రయాణమైంది. జూన్ 25న తిరిగి రావాలని ఆయన ప్రణాళిక చేసుకున్నారు. విమానం ఎక్కే ముందు ఎయిర్‌పోర్ట్‌లో రూపానీ ఎంతో ఉత్సాహంగా కనిపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరు బ్రిటిష్ జాతీయులు తీసిన వీడియోలో ఈ దృశ్యాలు రికార్డయ్యాయి.జూన్ 12వ తేదీన ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ విమానం సమీపంలోని ఓ మెడికో హాస్టల్‌పై పడటంతో పెను విషాదం చోటుచేసుకుంది. విమానంలో సుదూర ప్రయాణానికి సరిపడా సుమారు 1,25,000 లీటర్ల ఇంధనం ఉండటంతో, కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయి.

ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది సహా మొత్తం 242 మంది ఉన్నారు. వీరిలో ఒకే ఒక ప్రయాణికుడు స్వల్ప గాయాలతో అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడగా, విజయ్ రూపానీతో సహా 241 మంది దుర్మరణం పాలయ్యారు. కాగా, విమానం కూలిన ప్రదేశంలోని మెడికో హాస్టల్‌లో కూడా భారీ ప్రాణనష్టం సంభవించింది.

# సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్ సమక్షంలో సబ్సిడీ విత్తనాల పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపు పేట పంచాయతీ కేంద్రంలో రైతు సేవా కేంద్రం వద్ద 90% సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే విత్తనాలను స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, హార్టికల్చర్ అసిస్టెంట్ పాంగి కోటేశ్వరరావు , కూటమి నాయకులు పోతురాజు రాంబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పీఎం జన్మన్ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి



చింతపల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు

**చింతపల్లి పెన్ పవర్ జూన్16:-** పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు చింతపల్లి మండలంలో గ్రామ సభలు అన్ని పంచాయతీలలో ఈనెల 15 నుండి 30 వ తేదీ వరకునిర్వహించబడతాయన్నారు. "ధాత్రి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ మరియు పీఎం జన్ మన్" గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎంపీడీవో యూ. శ్రీనివాసరావు అన్నారు. అందులో భాగంగా సోమవారం చింతపల్లి పంచాయతీలోని చిన్నగడ్డ, లోతుగడ్డ పంచాయతీలోని లోతుగడ్డ, అన్నవరం పంచాయతీలోని సోమవారం, అలాగే కొత్తపాలెం పంచాయతీలోని తీగలమెట్ట గ్రామాలలో సమాచార, విద్యా మరియు కమ్యూనికేషన్ క్యాంపులు విజయవంతంగా నిర్వహించబడ్డాయని తెలిపారు. ఈ క్యాంపులలో భాగంగా, ప్రతి గ్రామసభలో ప్రజలకు అవసరమైన వివిధ సేవలను అందించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో ఆధార్ నమోదు, వైద్య సేవలు, రేషన్ కార్డు సేవలు, కుల ధృవీకరణ పత్రాల జారీ, జన్ ధన్ ఖాతాల ప్రారంభం, మరియు పీఎం కిసాన్ పథకానికి సంబంధించిన సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలన్నీ ఆయా గ్రామసభల్లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిర్వహించే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గ్రామసభల్లో ఏర్పాటు చేసిన క్యాంపుల ద్వారా లబ్ధి పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నేడు జూన్ 17న, అన్నవరం, బెన్నవరం, బయలు కించంగి, మరియు కొలపరి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించబడతాయని తెలిపారు. ఆయా గ్రామాలలో నివసించే ప్రజలు ఈ క్యాంపులలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అంతర్జాతీయ యోగాడే ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం





- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన
- సీఎంకు వివరించిన యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎం.టి. కృష్ణబాబు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 16 :**జూన్ 21 తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని చేపట్టనున్న కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటున్న ఈ కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఆర్కే బీచ్ వేదికగా ఐదు లక్షల మంది యోగాడేకు హాజరయ్యేలా ఏర్పాట్లు ఆర్కే బీచ్ సహా వివిధ ప్రాంతాల్లో చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా డే కోసం చేసిన ఏర్పాట్లను సీఎంకు వివరించిన యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎం.టి. కృష్ణబాబు.బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించిన విశాఖ జిల్లా కలెక్టర్ హరెంధిర ప్రసాద్ 607 సచివాలయాల సిబ్బంది ఈ యోగాడే కు హాజరవుతున్న వారిని సమన్వయం చేస్తున్నట్టు తెలిపిన అధికారులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్న సీఎం.యోగా డే కార్యక్రమంలో పాల్గొనే వారితో మాక్ యోగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.ఉదయం 06:30 నుంచి 08 గంటల వరకు మాక్ యోగా నిర్వహించాలని సూచన.ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించిన ముఖ్యమంత్రి ప్రధాని సహా ముఖ్యులు పాల్గొంటున్న నేపథ్యం లో భద్రతాపరంగా చేసిన ఏర్పాట్లను సీఎంకు వివరించిన అధికారులు వివిధ ప్రాంతాల నుంచి యోగాడే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చేవా రి వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లను ఏ విధంగా చేశారని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు. ఆర్కే బీచ్ తో పాటు ఇతర ప్రాంతాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలిస్తూ ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్ కు వెళ్లిన ముఖ్యమంత్రి

# యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి





- అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం
- 5 లక్షల మంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ
- నాకు నచ్చిన నగరం విశాఖ ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు
- యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి
- విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం
- విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం జూన్ 16 :**విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాని కి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖ పట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతల తో నోవాటెల్ లో సమీక్ష నిర్వహించారు. అనం తరం మీడియాతో మాట్లాడారు. నాకు నచ్చిన నగరం విశాఖ నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నం లోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాల ని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగా లులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు. డిక్లరేషన్ ప్రకటిస్తాం,నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్య రంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ నెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగు తాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తాం. గిన్నిస్ రికార్డు సాధిస్తాం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం, మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా. యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21వ తేదీన పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చేయడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగం కావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతు న్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలరోజుల పాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగ ని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమా లు జరుగుతున్నాయి. జూన్ 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం.. తప్పకుండా సాధిస్తాం.విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి,9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకో వాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూ భాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100 మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏదైనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆంటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్ట్స్ అందిస్తాం.వారసత్వ సంపద యోగా



ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగ స్వామ్యమై ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావిత రాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకో వాలి. ప్రస్తుతం ఏదైనా ఆరోగ్య సమస్యకు మెడి సిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది.యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉం టాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతా లు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వా రా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్ని స్తాం.కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు,బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం. 6 నెలల్లో చిత్తూరు, రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు నిర్వహిస్తాం. ఏపీని ఆరోగ్యాంధ్రగా మార్చుతా. హెల్తీ, వెల్తీ హ్యాపీ రాష్ట్రంగా మార్చుతాం. కలుషిత ఆలోచన చేస్తే కలుషిత ఫలితాలే వస్తాయి.స్వచ్ఛమైన ఆలో చనలు చేస్తే స్వచ్ఛమైన పలితాలు వస్తాయి. ఇది మీడియా, సోషల్ మీడియా, రాజకీయ నాయకులు, సమాజంలో అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు కలుషిత ఆలోచన చేసి సమాజాన్ని కలుషితం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారిని సమాజానికి దూరం పెడితేనే బాగుంటాం. లేదంటే సమస్యల సుడిగుండంలో ఇరుక్కు పోతాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఏఎంసి చైర్ పర్సన్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మపురం జూన్ 16.పెన్ పవర్..**కురుపాం ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారని, విషయం తెలుసుకుని సోమవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కళావతి.స్వగ్రామమైన లక్కగూడ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు, లక్కగూడ బుత్ ఇంచార్జ్ రాజేష్, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగాచోడే పట్టాభిరామ్ జన్మదిన వేడుక



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 16:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు సోమవారం ఎంవిపి కాలనీ ఆయన కార్యాలయంలో 9 వ వార్డ్ నాయకులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం లో 9 వ వార్డ్ ఇంచార్జి బుడుమూరి గోవింద్, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, వార్డ్ ప్రధాన కార్యదర్శు గెడ్డవలస వెంకట్రావు, ఉపాధ్యక్షులు మారుపిల్లి చిన్నారావు, నల్ల ఈశ్వరరావు, నల్ల పెద్ద అప్పారావు తదితరుల సమక్షంలో చోడే పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టాభిరామ్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పలువురు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# గిరిజన గ్రామాన్ని సందర్శించిన నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

- పిల్లలకు బట్టలు - మహిళలకు చీరలు, గొడుగుల పంపిణీ



**గొలుగొండ, పెన్ పవర్ జూన్ 16:**కొయ్యూరు మండలం పరిధిలోని చుక్కపనుకు పీ.టి.జి (పార్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబ్స్) గిరిజన గ్రామాన్ని నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు సందర్శించారు. ఈ గ్రామం అల్లూరి పార్క్ సమీపంలో ఉంది.
ఈ సందర్శనలో ఆయనతో పాటు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, కేడిపేట ఎస్ఐ వై. తారకేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామంలో గిరిజనుల నివాస స్థితిగతులు, మౌలిక సదుపాయాల లభ్యత, తాగునీటి సమస్యలు, ఆరోగ్య సంబంధిత సమస్యలపై డీఎస్పీ స్థానికులతో చర్చించారు.
అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావు పిల్లలకు బట్టలు, మహిళలకు చీరలు, అలాగే అవసరమైన గొడుగులు పంపిణీ చేశారు. గ్రామస్తులు పోలీసులు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.
ఈ సందర్శన ద్వారా గిరిజన గ్రామాలపై పోలీస్ శాఖకు మరింత అవగాహన కలగడం, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలుపై స్థానికుల నుంచి స్పందన సేకరించడం ముఖ్య ఉద్దేశంగా కనిపించింది.

# కేజీహెచ్ కు 8 లక్షల రూపాయల ఆపరేషన్ థియేటర్ పరికరాలను విరాళంగా

- న్యూరోసర్జరీకి పితామహుడిగా కీర్తి పొందిన సుంకర బాలపరమేశ్వరరావు జ్ఞాపకార్థం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 16 :** కింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగానికి దివంగత సుంకర బాలపరమేశ్వరరావు కుమార్తె సుంకర ఆదిలక్ష్మి 8 లక్షల రూపాయల విలువైన ఆపరేషన్ థియేటర్ పరికరాలను విరాళంగా అందించారు. న్యూరోసర్జరీకి పితామహుడిగా కీర్తి పొందిన సుంకర బాలపరమేశ్వరరావు జ్ఞాపకార్థం ఈ విరాళం ఇవ్వబడింది. ఈ సందర్భంగాకింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, ఈ ఉదారమైన విరాళం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఇది న్యూరోసర్జరీ విభాగానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ విరాళం ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించ డానికి వీలవుతుందని కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలోకింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూరో సర్జరీ విభాగం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రేమ్‌జిత్ రే, న్యూరోసర్జరీ ప్రొఫెసర్ డాక్టర్.బి.హయగ్రీవరావు, న్యూరోసర్జరీ విభాగా నికి చెందిన ఇతర వైద్యులు, డిప్యూటీ సి.ఎస్. ఆర్.ఎం.ఓ. డాక్టర్.జి.మెహర్ కుమార్ మరియు అనస్థీషియా ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డాక్టర్.వి. రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికతో విద్యార్థులకు భారం తగ్గించే రీతిలో విద్యా

- విద్యావ్యవస్థలో పెను మార్పులకు కూటమి సర్కార్ శ్రీకారం
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**బిమిలి, పెన్ పవర్, జూన్ 16 :**విద్యాతోనే సర్వతోముఖాభి వృద్ది సాధ్యమని అందుకే రాష్ట్రంలో కూటమి సర్కార్ విద్యా వ్యవస్థలో నూతన మార్పులకు శ్రీకారం చుడు తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు 2025-26 విద్యా సంవత్స రానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విద్యా కిట్లను గంటా నూకరాజు చేతులమీదుగా పంపిణీ చేసారు. భీమిలి జోన్ 3వ డివిజన్ రెల్లివీధి కొండపేట ప్రాధమిక పాఠశాలలో విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రం లో కూటమి సర్కార్ ఏర్పాటయి విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. నూతన ఒరవడికతో విద్యార్థులకు భారం తగ్గించే రీతిలో విద్యా కిట్లను తయారు చేయడం అయిందని అన్నారు.. నాణ్యమైన స్కూల్ బ్యాగ్స్, బెల్టులు కూడా త్వరలో పంపిణీ చేస్తారని అన్నారు. స్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు సన్న బియ్యం అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. అదేవిదంగా ఎన్నికల హామీల్లో భాగంగా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి 15,000 రూపాయలు అందిస్తామని మాట ఇచ్చి వందకు వందశాతం నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు సర్కార్ అని అన్నారు. ఈ పథకం తో తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మెరుగుకోసం తాపత్రయ. పదితుందని, ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారని ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని గంటా నూకరాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకు లు మారోజు సంజీవకుమార్, కుప్పిల గురు మూర్తి, జలగడుగుల మురళి, కొక్కిరి అప్పన్న, నెక్కెళ్ళ వెంకటరావు, అప్పికొండ నర్సింగరావు, శంకర్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలసీల్లో పవన్ కేది చోటు

- చంద్రబాబు ఏడాది పాలనంతా మోసం.దగా
- సూపర్ సిక్స్ కొట్టకుండానే పథకాలన్నీ అమలు చేసేసారట
- బాబు, లోకేష్ ల విడ్డూర మాటలు
- ప్రభుత్వ పాలసీల్లో పవన్ కేది చోటు
- జగన్ అంటే నమ్మకం.బాబు అంటే మోసం. పుస్తకావిష్కరణ లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 16 :**కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏడాది పాలనలో రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు, మోసం.. దగా కుట్ర రాజకీయాలే చేశారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శించారు. "జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం" అనే 200 పేజీల పుస్తకాన్ని ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసు పల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏడాదిలోనే చంద్రబాబు చేసిన కుట్ర రాజకీ యాలు 200 పేజీలు వస్తే, ఐదేళ్లలో 1000 పేజీలు దాటేస్తాయేమోనని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ కొట్టకుండానే పథకాలన్నీ అమలు చేసేసామని చంద్రబాబు లోకేష్ నిసిగ్గుగా చెప్పు కోవడం హాస్యస్పదమన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వ పాలసీల్లో ప్రమేయం లేకుండానే అమలు చేస్తుం డడం పట్ల ఇప్పటికే జన సేన నాయకు లకు పాపం మింగుట పడటం లేదన్నారు. ఇప్పటి వరకు చంద్రబాబుతో కలిసి వెళ్లే పార్టీలన్నీ భూస్థాపితం అయిపోయాయని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయ కుండా ఏడాది పండుగలు జరుపుకోవడం విడ్డూరమన్నారు. చంద్రబాబుకు మేనిఫెస్టో అంటే చెత్తబుట్ట అని మాత్రమే తెలుసు అన్నారు. మేనిఫెస్టోను భగవద్గీతగా ఖురాన్ గా బైబిల్ గా భావించి ఇచ్చిన హామీలు 99% అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. రాష్ట్రంలో పసికందు లపై అత్యాచారాలు, దోపిడీలు దుర్మార్గాలు పెచ్చు మీరుతున్నాయన్నారు. అయినా కూడా లోకేష్ బాబు ప్రశ్నించే ప్రతిపక్షంపై, సోషల్ మీడియాలో నిలదీస్తున్న వైఎస్ఆర్సిపి కార్య కర్తలపై 800 మందిని అక్రమంగా అరెస్టు చేయించి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే కొనసాగిస్తున్నాడని విమర్శించారు. విద్యా ప్రదాతగా, ప్రాణదాతగా, నాడు వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన వాటిని రెట్టింపు చేసి జగనన్న పేదలకు కార్పొరేట్ విద్యా వైద్యం అందిస్తే వాటిని రాష్ట్రంలో పూర్తిగా సర్వనాశనం చేస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజ మెత్తారు. ఇప్పటికే పారిశ్రామిక రంగం తో పాటు అన్ని రంగాలు కూడా చతకలపడిపోయాయ న్నారు. కరోనాలో కూడా దేశంలో నెంబర్ వన్ గా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రదేశ్లో 8.9 గా ఉన్న జీడీపీ రేటును చంద్రబాబు కేవలం ఏడాది పాలనలో దేశంలోనే చివరి రాష్ట్రంగా జీడీపీ శాతం 3.9 కి పడిపోయిందని వాసుపల్లి తెలిపారు. విశాఖలో జరుగుతున్న గ్లోబల్ లెవెల్ యోగ డే వేడుకలకు డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఎక్కడ కూడా ప్రమేయం లేకుండా కేవలం పోస్టర్ మాదిరి వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు మంచి పరిపాలన అందించేలా తీరు మార్చుకోవాలన్నారు. ఎప్పుడు ఎలక్షన్ లు జరిగిన వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని వాసుపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, బిపిన్ జైన్, వైయస్సార్సీపి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, 31వ వార్డ్ కార్పొరేటర్ బిపిన్ జైన్,వైస్సార్సీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, సౌత్ %ఎ% సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,29 వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, 30 వ వార్డ్ ప్రెసిడెంట్ దశమతులు మాణిక్యాలరావు,సౌత్ %=×% ప్రెసిడెంట్ 31వ వార్డ్ ప్రెసిడెంట్ దొడ్డి బాపు ఆనంద్, 32 వ వార్డ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి,33 వ వార్డ్ ప్రెసిడెంట్ ముత్తబత్తుల రమేష్,35వ వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి,39వ వార్డ్ ప్రెసిడెంట్ మరియు సౌత్ బూత్ కమిటీ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, 42 వ వార్డ్ ప్రెసిడెంట్ బేశెట్టి ప్రసాద్, ఎర్రినమ్మ గుడి చైర్మన్ లండ రమణ, నీలమ్మవేప చెట్టు గుడి మాజీ చైర్మన్ బోర విజయలక్ష్మి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీను ,బోర శ్రీనివాస రెడ్డి,అరుగుల రాజు,చంద్ర మౌళి, రామరాజు తదితరలు పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడుతున్న ఇపిఎస్ పెన్షన్ సంఘాలు



- కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మోసానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటానికి
- ఈపీఎస్ 95 పెన్షనర్స్ కి రూ. 9000 కనీస పెన్షన్ డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 16 :**ఈపీఎఫ్ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటానికి పెన్షన్ సంఘాలు నిర్ణయం ఈపీఎఫ్ పెన్షనర్ల మెరుగైన జీవనానికి, సమస్యలు పరిష్కరించా లని ఐక్యంగా పోరాడుతున్న వివిధ ఇపిఎస్ పెన్షన్ సంఘాలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటానికి ఏకమయ్యాయి. ఈ సంఘాల సమావేశాన్ని పుణేలోని మహ నగర పాలిక కార్మిక సంఘ భవన్‌లో కనగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సమావేశం కనగరాజ్, ఎం.ధర్మజన్, ప్రకాశ్ యెండే, అతుల్ దిగే, భీమ్రావ్ డోంగ్రేల సంయుక్త అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి వ్యతిరేకంగా సంయుక్త పోరాటం చేపట్టాలని ఈ సమా వేశంలో తీర్మానించారు. దేశం నలుమూలల నుండి 25 కంటే ఎక్కువ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యే సదస్సు డిసెంబరు నెలలో ఢిల్లీలో నిర్వహించాలని నిర్ణయించారు. తదుపరి రోజు పెన్షనర్లు ధర్నా నిర్వహించి క్రింది డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. ఈపీఎస్ 95 కనీస పెన్షన్ రూ. 9000/-లు ఇవ్వాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా డిఎ ఇవ్వాలి
అర్హులైన అందరికీ హయ్యర్ ఆప్షన్ పెన్షన్ ఇవ్వాలి, ఉచిత వైద్య చికిత్స అందించాలి
రైల్వే ప్రయాణ రాయితీలు పునరుద్ధరించాలి
నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించాలి,ఇపిఎస్ పెన్షనర్లకు అంత్యక్రియల ఖర్చులుగా 25వేలు చెల్లించాలి. మరణానంత రం మిగిలిన పెన్షన్ నిధులను కుటుంబానికి తిరిగి ఇవ్వాలి,ఈపీఎస్ నిధుల పెట్టుబడులకు వందకి వంద శాతం ప్రభుత్వం ప్రత్యక్ష హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ప్రతి ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయంలో తగినంత మంది ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ సమావేశానికి ముందు దేశవ్యా ప్తంగా సంయుక్త ఉద్యమాలు నిర్వహించ నున్నట్టు ప్రకటించారు. జూలై 9న దేశవ్యాప్తంగా కార్మికులు ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ టి యు జె ఎ సిఆధ్వర్యంలో చేపట్టే సమ్మె కార్యక్రమాల్లో పెన్షనర్లు భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ సమ్మె మోడీ ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు శ్రామిక కోడ్లకు వ్యతిరేకంగా మరియు ఈపీఎస్ 95 పెన్షనర్స్ కి రూ. 9000 కనీస పెన్షన్ డిమాండ్‌ను ముందుంచింది. అక్టోబర్ నెలలో ప్రతి రాష్ట్ర రాజ్ భవన్ ఎదుట పెన్షనర్లు ధర్నా నిర్వహించనున్నారని తెలిపారు. ప్రాంతీయ, రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించి ఉద్యమా న్ని బలోపేతం చేయాలనినిశ్చయించారు.
సోషల్ మీడియా లో తప్పుడు వార్తలను వ్యాపింపజేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి మోసగాళ్లపై కఠిన/ న్యాయ పరమైన చర్యలు చెప్పడతామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మహారాష్ట్ర అకాడా నుండి ప్రతినిధ్యం వహిస్తున్న పెన్షనర్ల సంఘాల నాయకుడు దేవ్రావ్ పాటిల్‌కు "సన్మాన్ పత్ర"ను ప్రకాశ్ యెండే అందజేశారు. దీనిని ఎం.ఆర్. జాధవ్ ఆయన తరఫున స్వీకరించారు. మహారాష్ట్ర, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, గోవా రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. వారు డి మోహనన్, పుండలిక్ పాండే, ఎం జనార్దన్ రెడ్డి, గుణశేఖరన్, దురైసామి, కె. సత్తిరాజు, ప్రదీప్ కుమార్ సర్కార్, కెఎం కుమారమంగళం, గోపాల్ పాటిల్, అనంత్ కులకర్ణి, జోస్ అట్టాపురం, సి ప్రభాకరణన్, సర్జేరావ్ దహిఫాలే, ఎస్ పరమశివం, డి బి జోషి, ఎం ఆర్ జాధవ్, రమేశ్ శెట్టియే, పి నారాయణ రెడ్డి, ఎన్ బీ చారి, సుభాష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# 35 వ వార్డుకు చెందిన పలువురు వైసిపి నాయకులు జనసేనపార్టీ లో చేరిక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 16 :**విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ నగర అధ్యక్షులు అయిన లివంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 35 వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు లెంక త్రినాధ్ ఆధ్వర్యంలో 35 వార్డుకు చెందిన ఎక్స్ కాంగ్రెస్ మహిళా వార్డ్ ప్రసిడెంట్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురా లు, కాంద్రేగుల రూప, అలాగే 35వ వార్డ్ కు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామభూక్త సంతోషిని, కాంద్రేగుల లక్ష్మి, ఆకుల జయ, తరలడా శివ మొదలగువారు శివాజిపా లెంలో గల జనసేన క్యాంపు కార్యాలయం నందు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,
ఈ కార్యక్రమం లో 35 వ వార్డ్ జనసేన నాయ కులు సతీష్, గాజుల శ్రీను, బెహరా అశోక్, బొందల శ్రీను పాల్గొన్నారు

# జనసేన పార్టీలో చేరిన 25 వైసిపి కుటుంబాలు...



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 16):** మండలంలో గల చెర్లోపాలెం గ్రామం నుండి జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, మాకిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చెర్లోపాలెం గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వీరందరికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు,పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతమై లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యల ను శ్రద్ధగా విన్న




విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి. సౌమ్యలత

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం జూన్ 16 :**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారి ఆదేశాలతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత జూన్ 16, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యల ను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారుల తో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమ స్యలను సంబంధిత అధికారులకు వివరించా రు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూ లంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారుల కు న్యాయం చేయాలని అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియ న్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ గారు 46 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 14, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మోసాలకు పాల్పడినట్లు
ఒకటి, ఇతర అంశాలకు సంబంధించినవి 21 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలిం చాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ ఆదేశిం చారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పం దించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదా రుల సమస్యలను పరిష్కరించేందుకు
చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ బి.సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లికి వందనం డబ్బులతో సంతలు కళ కళ- వ్యాపారుల్లో ఆనందం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 16:** తల్లికి వందనం డబ్బులు విద్యార్థుల తల్లుల ఖాతాలోకి జమకవటంతో పలువురు గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నుండి గిరిజనులకు సరిగ్గా డబ్బులు లేకపోవడంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి. తల్లికి వందనం డబ్బులు జమ కావటంతో గిరిజనులు విరివిగా సంతకు వచ్చి క్రయవిక్రయాలు చేస్తున్నారు. దీంతో వ్యాపారాలు బాగా సాగుతున్నాయి. రైతులు, వ్యాపారస్తులు ఈ విషయంలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆర్ వి నగర్ సంత కళకళలాడింది.



# కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై పుస్తకం ఆవిష్కరణ.

**సూపర్ సిక్స్ హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది కె.కె రాజు**





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 16 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ రూపొందించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు అక్కయ్యపాలెం,షాదిఖాన కల్యాణ మండపంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. కె.కె రాజు మాట్లాడుతూ..2014లో రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో పరిపాలనలో అనుభవం ఉందని చంద్రబాబు నాయుడుకి ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించి పరిపాలించడంలో విఫలం చెందితే నాడు ప్రతిపక్ష నేతగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గ తెలుగుదేశం ప్రభుత్వంను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అనేక పోరాటా లు చేసిన నాటి ప్రభుత్వం స్పందించకపోవడం తో ప్రజలకు ధైర్యాన్ని నింపాలని వారికి భరోసా గా ఉండాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి పాదయా త్రలో ప్రజలు దగ్గర నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధ్యాయనం చేసి ఆసమస్య లను పరిష్కారించడానికి ఎలాంటి పదకాలు తీసుకువస్తే రాష్ట్రంలో పేదరికం నిర్మూలించగలు గుతాము అని నవరత్నాలు పథకాలు రూపొం దించారని..అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన మాటమీద నిలబడి చెప్పినదానికంటే మిన్నగా చెప్పిన సమయం కన్నా ముందుగా ప్రతి సంక్షేమ పథకం కూడా అమలు చేసారని అన్నారు.గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలందరినీ నమ్మించి,మోసగించి, అధికారం లోకి వచ్చిందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి కష్టాలను తెచ్చే విధంగా ప్రతి అంశంలో వివక్ష చూపిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ లను ప్రశ్నించే ప్రతి గొంతుకును నొక్కే ప్రయత్నం చేస్తూ తప్పుడు కేసులతో అరాచకాలతో ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలకు వికటం కలిగిస్తూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం చెందిందని మండిపడ్డారు..2019 నుండి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తే.. చంద్రబాబు నాయుడు ఇప్పటికీ కూడా కళ్ళబొల్లు కబుర్లు చెబుతూ పరిపాలన చేయడం లో విఫలం చెంది నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా అమలు అయిపోయా యని వారికున్న ప్రచార మాధ్యమాలు ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు..

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,సేనాపతి అప్పారావు,సీనియర్ నాయకులు రొంగలి జగన్నాధం,పెడాడ రమణికుమారి,రవి రాజు,బొగ్గు శ్రీను,మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు,పామోటి బాబ్జి,ముష్వల పోలారావు,దల్లి రామకృష్ణరెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాసరావు,కె.వి బాబా,నీలి రవి,పి.సునీత, జిల్లా అధికార ప్రతినిధి మల్లీశ్వరి,జిల్లా కమిటీ నాయకులు,మాజీ డైరెక్టర్లు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం పుస్తకావిష్కరణ.

- ఏడాది పాలన కూటమి వైఫల్యాలను ఎండగట్టిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ పెన్ పవర్ 16:** మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన 'జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ,వైసీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సోమవారం ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన చంద్రబాబు చేస్తున్న మోసాలు అరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించామని తెలిపారు.జగన్ ప్రభుత్వం కంటే రెండింతలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తల్లికి వందనం పేరుతో వంచన చేశారు.మేనిఫెస్టోను భగవద్గీతగా ఖురాన్ గా బైబిల్ గా భావించి ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్సో నిరుద్యోగ భృతి ఎక్కడ అని,మహిళలకు ఉచిత బస్సు ఎక్కడ అని,నెల నెల మహిళలకు ఇస్తామన్నా 1500 రూపాయలు ఎక్కడ అని, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు పెన్షన్ ఎక్కడని నిలదీశారు.మొత్తంగా 147 హామీలు ఇచ్చి ఒకటి రెండు హామీలు నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అష్ట కష్టాలు పడుతున్నారన్నారనీ, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని,సరైన సమయంలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి సమాధానం చెబుతారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు తమ పార్టీ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు రేగం చాణక్య.వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు.అరకు ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి . కిల్లో రాజా రమేష్. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కె.అశోక్.మండలం పార్టీ అధ్యక్షుడు స్వాభీ రామ్మూర్తి. మహిళ విభాగం అధ్యక్షురాలు సమిడ వెంకట పూర్ణిమ. అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ రావు.సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే జెపిఎల్ క్రికెట్ కప్పు విజేతగా పరవాడ క్రికెట్ టీం.







**పరవాడ (పెన్ పవర్ )జూన్ 16::** ఏపీయూడబ్ల్యూజే విశాఖ శాఖ విశాఖ పోర్టు స్టేడియంలో గత వారం రోజుల నుండి విద్యుత్ వెలుగుల్లో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ కప్పు విజేతగా పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టీం విజయం సాధించింది. గాజువాక, పరవాడ క్రికెట్ టీం లు ఫైనల్ మ్యాచ్లో హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన గాజువాక క్రికెట్ టీం నిర్ణీత పది ఓవర్లో 75 పరుగులు సాధించింది.76 పరుగుల విజయ లక్ష్యంతో మైదానంలోకి దిగిన పరవాడ క్రికెట్ టీం ఒక బాలు మిగులు ఉండగా లక్ష్యాన్ని చేదించింది. చివరి రెండు ఓవర్ లో 28 పరుగులు చేయవలసి ఉండగా పరవాడ క్రికెట్ కెప్టెన్ శ్రీను, రన్నర్ రాధా అద్భుత ప్రతిభ ప్రదర్శించి పరవాడ టీం కి మర్చిపోలేని విజయాన్ని అందించారు. ఫైనల్ మ్యాచ్లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన శ్రీనుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఏపీయూడబ్ల్యూజే విశాఖ ప్రతినిధులు, క్రికెట్ నిర్వహణకు సహకరించిన స్పాన్సర్లు విజేతలకు బహుమతులను అందజేశారు. వ్యక్తిగత బహుమతులతో పాటు విన్నర్, రన్నర్ టీం లకు ట్రోఫీలు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే విశాఖ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాము, రామచంద్రరావు, నిర్వాహకులు సుమన్ టీవీ చందు, రవి, భరత్, రాహుల్, పవన్, మధు, తో పాటు క్రికెట్ టీం స్పాన్సర్లు మాట్లాడారు. జర్నలిస్టులకు ఫ్లడ్ లైట్ల వెలుగులో క్రికెట్ పోటీలు నిర్వహించటం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే ప్రథమ అని పేర్కొన్నారు. ఇప్పుడు ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు క్రికెట్ పోటీల్లో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ల నిర్వహిస్తామని పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తం విశాఖ అల్లూరి సీతారామరాజు అనకాపల్లి జిల్లాలకు చెందిన మొత్తం 10 క్రికెట్ టీం లు పాల్గొన్నాయని తెలిపారు. జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం సంతోషకరమన్నారు.అనంతరం గెలుపొందిన విజేతలకు వ్యక్తిగత బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేశారు.

# చదువుతోనే పేదరికన్ని జయించగలం



- చదువులో ప్రతిభ కనబరుస్తున్న బి. నళినికి లాప్ టాప్ అందజేసిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్
- సహకారం అందించిన నాయకులు అశోక్ చక్రవర్తి

**పాయకరావుపేట, జూన్ 17 :** మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన బొడ్డపాటి నళిని దువ్వాడ విజ్ఞాన్ కాలేజీలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం (ఇసిఇ) చదువుతోంది. చదువులో ప్రతిభ కనబరుస్తూ అధ్యాపకులు, సహచర విద్యార్థుల మన్ననలు పొందుతోంది. ఈ విషయం తెకుసుకున్న పాల్మెన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మత్స్యకార నాయకులు మైలపల్లి అశోక చక్రవర్తి తన సొంత నిధులు15 వేలు రూపాయలు అందజేయగా, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) తమ స్ఫూర్తి ఫౌండేషన్ సహాయ నిధి నుంచి 15 వేలు రూపాయలు జమచేసి మొత్తం 30 వేలు రూపాయలు ఖరీదు గల లాప్ టాప్ ను ఆదివారం పాయకరావుపేటలో అందజేశారు. విద్యాభ్యాసంలో మరింతగా రాణించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నళినిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తనకు ఎంతో విలువైన లాప్ టాప్ ను అందజేసిన అశోక చక్రవర్తి, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావుకు విద్యార్థిని నళిని కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) సతీమణి నేమాల నాగమణి (బుజ్జి), వీరి ముద్దుల కుమార్తె స్ఫూర్తి నైనిత, నేమాల గంగాధర్ యాదవ్, ముత్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన.





- ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణతోనే రైతులకు మేలు జరుగుతుంది.
- మామిడి, జీడి, పసుపు,అల్లం పంటలకు సర్టిఫికేషన్
- జట్టు ట్రస్ట్ కార్య నిర్వహణాధికారి యస్. ప్రహరాజ్

**గుమ్మలక్ష్మీపురం జూన్ 16.పెన్ పవర్.**మండలంలోని ఆదితల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు( ఎఫ్ పిఓ) 563 మంది మా తోట రైతులకు మామిడి, జీడి, పసుపు, అల్లం పంటలకు సర్టిఫికేషన్ పై పది రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. చింతలపాడు గ్రామంలో ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న.ఎస్. ప్రహరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.రైతు సాధికార సంస్థ సహ కారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో , ఆధితల్లి ఎఫ్.పి.సి నిర్వహణలో అమెరికాకు చెందిన రైన్ ఫారెస్ట్ అలియన్స్ సంస్థ మామిడి, జీడి, పసుపు,మరియు అల్లం పంటలకు సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందని.పార్వతిపురం మన్యం జిల్లాలో గుమ్మలక్షిపురం మండలంలో 27 గ్రామాలకు చెందిన రైతులకు ధ్రువీకరణ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని అన్నారు.అలాగే రైతులు పండించే పంటలు ప్రైవేటు వర్తకులు, దళారుల నుండి నష్టపోవడం జరుగుతుందని. ఇలా కాకుండా ఆర్థికంగా ఎదగడానికి, ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో మార్కెటింగ్ చేయడానికి ఈ సర్టిఫికేషన్ ఒక దిక్సూచిలా రైతులకు ఉపయోగపడుతుందఅని ఆయన అన్నారు.రైతులు ఏ విధమైన రసాయనిక ఎరువులు-పురుగుమందులు వాడకుండా సహజ వనరులను ఉపయోగించుకొని పంటలు పండించాలి. రైతులు పండించే పంటలకు బార్ కోడ్ సిస్టం ఇవ్వడం జరుగుతుందని, ఫలితంగా ప్రొడక్ట్ ఎక్కడి నుండి ఎటువంటి సుస్థిర వ్యవసాయ విధానాలతో పంపిచారో సులువుగా తెలుసుకోవచ్చని , అందువల్ల వినియోగదారులు సురక్షిత ఆహారం కొనుక్కునే అవకాశం ఉంటుందని ఎస్ ప్రహరాజ్ రైతులకు తెలియజేశారు.

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.పండ్ల తోటలలో పసుపు ,అల్లం మొదలగు పంటలు ఎక్కువగా వేసుకుని మార్కెట్ చేయడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.నూకం నాయుడు, ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో పేకాపు. మురళి, డైరెక్టర్ ఎం. పువ్వుల ప్రసాదు, ఆర్.వై.ఎస్.ఎస్ మండల ఇన్చార్జి ఎం. సీతారాం, మాస్టర్ ట్రైనర్ జి.నిర్మల, ఇన్ టెర్న్(. ఆర్.వై.ఎస్.ఎస్ ) ప్రతినిధి నీరజ పటేల్ శిక్షణను పర్యవేక్షించారు. మాస్టర్ ట్రైనర్స్ గోల్లు మురళీ మోహన్, జి. గోవింద్,యం. గౌరీ శంకర్,వీ. సన్యాసి రావు, జి ప్రశాంత్, జీవ కొ ఆర్డినేటర్ జి. ప్రభోదు, రైతులు నిమ్మక. లక్ష్మి, జీలకర్ర సింగు,దస్సన్న, పేకాపు రామారావు,జట్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ వరాహలక్ష్మినృసింహస్వామివారి గరుడ సేవ

**సింహాచలం, పెన్ పవర్, జూన్ 16 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి



ప్రసాదాలను అందజేశారు.



# ఇద్దరు గిరిజన విద్యార్థులు మృతి

- చేపల వేట కు వెళ్లి మృత్యు ఒడిలోకి చేరిన వైనం..
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు, బొడ్డమాను గూడ గ్రామస్థులు..





**కురుపాం , పెన్ పవర్, జూన్ 16,**సరదాగా చేపల వేట కోసం వెళ్లి ఇద్దరి గిరిజన విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండలంలో బొడ్డమానుగూడ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.స్థానికులు అందించిన వివరాల ప్రకారం లంకాజోడు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బిడ్డిక సునంద (10),6వ తరగతి చదువుతున్న మండంగి జెస్సిక( 8) గ్రామ సమీపంలో ఉన్న ఇటుకలు తయారీ కోసం చేసిన గొయ్యిలో చేపల కోసం ఇద్దరు దిగి అపస్మారిక స్థితిలోకి వెళ్లిపోయారని వెంటనే మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించామని అప్పటికే మృతి చెందినట్లు వైద్య అధికారులు ధ్రువీకరించారని వేసవి సెలవులకు వచ్చి ఇంకా పాఠశాలకు వెళ్లలేదని మరో రెండు రోజుల్లో పాఠశాలకు తల్లితండ్రులు తీసుకెళ్తారనే సమయంలో ఇలా జరగడంతో కన్నీరు మున్నీరవుతున్నారని బాడీలు పోస్టుమార్టం నిమిత్తం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారని గ్రామస్తులు తెలిపారు.

స్థానిక పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# వైసిపి పార్టీ ఆఫిస్ పీఆర్వో దివాకర్నీ పరామర్శించిన కేకే రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 16 :**గత రెండు నెలలు గా లివర్ మరియు జాండిస్ సమస్య తో బాధ పడుతున్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫిస్ పీఆర్వో దివాకర్ ని సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమ న్వయకర్త కేకే రాజు పరామర్శించి తక్షణ వైద్య ఖర్చు ల నిమిత్తం 20,000 ల రూపాయ లు అందజేసి కుటుంబ సభ్యులు కు ధైర్యం చె ప్పారు. కేకే రాజు తో పాటు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు, జిల్లా మహిళ అధ్యక్షురాలు, పేడాడ రమణికుమారి, కార్పొరే టర్ సాడి పద్మా రెడ్డి, వైసార్సీపీ సీనియర్ నాయకులు సేనాపతి అప్పారావు, పైడిరమా ణ,నీలిరవి, హరీ పట్నాయక్,నాని బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ ఎంఎల్ఏ పల్లా సింహాచలం నివాళలు అర్పించిన స్టీల్ టి ఎన్ టి యు సి నాయుకులు



**గాజువాక : పెన్ పవర్, జూన్ 16:**కార్మిక బాంధు శ్రమశక్తి అవార్డు గ్రహీత పల్లా సింహాచలం కార్మికులకు కష్టం వస్తే తనకు కష్టంగా భావించి ఎందరో కార్మికులకు ఉపాధి చూపించి వారి కుటుంబము లలో వెలుగు చూపించి ప్రతి ఒక్క కార్మికుడుకు అయిన ఆదర్శంగా నిలవడం దేవుడు ఇచ్చిన వరం అని రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు అన్నారు ఈ కార్యక్రమం స్టీల్ టి ఎన్ టి యు సి అధ్యక్షుడు గుమ్మడి నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి మాటలు ఆడుతూ టి ఎన్ టి యు సి వ్యవస్థాపక నాయకుడు పల్లా సింహాచలం ఆశయ సాధన కోసం టి ఎన్ టి యు సి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆయన కార్మికులకు చేసిన సేవలు కొనసాగించాలి అని కోరారు ఈ కార్యక్రమం లో యూనియన్ ఉపాధ్యక్షుడు పెద్దాడ సోమినాయుడు, మండవ రఘు ప్రసాద్, కోడూరు సత్యనారాయణ, పంచదార్ల పెంటరావు, బడే చిన్నారావు, జి అంజిబాబు, కోన సోమినాయుడు ,నామాల శ్రీకాంత్, మడగల జగదీష్ ,ఎన్ రాంబాబు, వీరమాచనేని ప్రసాద్ ,గొర్లె మధు, ఎస్ రవికుమార్ ,ఆచారి ,వియ్యపు చిన్న, మొల్లి రమేష్, ,వెల్లంకి రమణ, తదితరులు పాల్గొని నివాళలు అర్పించారు.

## కూటమి ప్రభుత్వ అభివృద్ధిని తట్టుకోలేకే విష ప్రచారాలు: రీమల్ పౌలు కుమార్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 16:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు చూసి తట్టుకోలేక కొందరు విష ప్రచారాలకు పాల్పడుతున్నారని జీ.కె. వీధి మండలం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రీమల్ పౌలు కుమార్ తీవ్రంగా స్పందించారు.గత ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని ఇంటిలో ఒక్కరికి మాత్రమే వర్తింపజేసిందని విమర్శిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పేరిట ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి ప్రయోజనం కలిగేలా చేస్తోందని ఆయన తెలిపారు. ఈ విధంగా కుటుంబానికి నిజమైన ఆర్థిక బలం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.అంతేకాక, పంచాయతీ నిధులను దారి మళ్లించారనే అవాస్తవ ప్రచారాన్ని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం కాలంలో పంచాయతీలకు నిధులే లేక అభివృద్ధి శూన్యంగా ఉన్నదని, అప్పటి పాలకులను ప్రశ్నించలేకపోయిన వారు ఇప్పుడు అసత్యాలను పుట్టించడమంటే ప్రజలను అవమానించడమేనని ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనలోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం తిరిగి మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని రీమల్ పౌలు కుమార్ స్పష్టం చేశారు.

## రింతాడా పంచాయతీలో జనసేన పార్టీ నూతన కమిటీ ఏర్పాటు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 16:**అరకుపార్లమెంట్ మరియు పాడేరు నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు, జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు కొయ్యం బాలరాజు మరియు గొర్లె వీరవెంకట్ ఆధ్వర్యంలో రింతాడా పంచాయతీ కోర్ కమిటీ ఏర్పాటైంది.ఈ కమిటీతో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతం కోసం గట్టి అడుగులు వేసినట్లు పార్టీ నేతలు తెలిపారు.

అధ్యక్షుడు: కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు), ఉపాధ్యక్షులు: మాచర్ల అనిల్ కుమార్, పాంగి గిరిబాబు, గౌరవాధ్యక్షుడు: ఎం. రాములు బాబు,ప్రధాన కార్యదర్శి: గబులంగి గణేష్,కార్యదర్శి: గెమ్మెలి వినీత్,కోశాధికారి: సాగిన బ్రాహ్మజీ,యూత్ అధ్యక్షుడు: కొర్ర రాజుబాబు,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు: సొమ్మేల చిన్నమ్ములు.సోషల్ మీడియా ఇన్‌చార్జ్: కిల్లో సత్తిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గొర్లె వీరవెంకట్ మాట్లాడుతూ డాక్టర్ వంపూరు గంగులయ్య మార్గదర్శకత్వంలో మండలంలోని ప్రతి పంచాయతీకి కోర్ కమిటీలు ఏర్పాటు చేస్తూ, గ్రామాలలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇది జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన దిశగా ముందడుగు అని పేర్కొన్నారు.మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు గారు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ, ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణ వంశీ, వంచుల కోర్ కమిటీ సభ్యులు మధు, గెమ్మెలి యేసుబాబు, సీనియర్ నాయకులు లోత బాబీ, మడపల ఈశ్వర్ కుమార్, మడపల సత్యవతి, చెదల రమణ, జార్త సత్తిబాబు, మడపల సోమేశ్, అఖిల్, చిట్టిబాబు, రవిశంకర్, భగవాన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిగనాపల్లి,పిప్పలదొడ్డి గ్రామాల్లో ధర్తి ఆభ జన్ భగీదారి పథకం గ్రామసభ నిర్వహణ





**సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 16:**ధర్తి ఆభ జన్ భగీదారి అభయం కార్యక్రమం కింద సిగినాపల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించబడింది. ఈ సమావేశం దామనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, ప్రధాన్ మంత్రి జన్మన్ పథకం ద్వారా అందే ప్రతి లబ్ధి పివిటిజి కులస్తులకు సమర్థంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే, ఈ పథకం ద్వారా పివిటిజి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధికారులు చొరవ చూపాలని అన్నారు.గిరిజనులందరికీ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జాబు కార్డు వంటి గుర్తింపు పత్రాలు అందించేలా కృషి చేయాలని సూచించారు. ఈ గ్రామసభ ద్వారా పివిటిజిలకు అందే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రతి పథకం ఫలాలను వారికి అందించడంలో ఇది ఒక సువర్ణావకాశమని పేర్కొన్నారు.గ్రామసభలో పివిటిజి గ్రామాలకు మౌలిక వసతుల కల్పన కోసం తీర్మానం కూడా చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మరియు వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు, జీకే విధి మండల మాజీ ఎంపీపీ బాలరాజు, పేసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు గౌరీ శంకర్, రాధాకృష్ణ, సీందరీ కర్రయ్య, రాజు,పంచాయితీ సెక్రటరీ శివలక్ష్మి, సచివాలయ సిబ్బంది డి.ఏ. శేఖర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన యుగంధర్, మహిళా పోలీస్ భారతి, విఆర్ఓ రామారావు, వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా స్వామివారి నిత్య కల్యాణం




**సింహాచలం, పెన్ పవర్, జూన్ 16 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## టిప్పర్ లారీకి తప్పిన పెను ప్రమాదం



**చింతపల్లిపెన్ పవర్ జూన్16:–** చింతపల్లి మండలం పెద్దగెడ్డ దగ్గర జాతీయ రహదారిపై మినీ టిప్పర్ లారీకి పెను ప్రమాదం తప్పిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గృహ నిర్మాణానికి అవసరమైన ఇసుకను రాజమండ్రి నుంచి తరలిస్తూ వస్తున్న లారీ, కొలపరి%–%పెద్దగడ్డ మధ్యలోని కాపీ తోట సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామానికి చెందిన ఈ మినీ టిప్పర్ లారీ ఇసుకతో కూడుకొని చింతపల్లి వైపు వస్తుండగా, ఎదురుగా అధిక వేగంతో వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి జాతీయ రహదారి రక్షణ గోడను బలంగా ఢీకొట్టింది. దీంతో లారీ ముందు భాగం దెబ్బతిన్నప్పటికీ, డ్రైవర్ సహా అందరూ సురక్షితంగా బయటపడటంతో భారీ ప్రమాదం తప్పినట్లు ప్రయాణికులు తెలిపారు. అయితే, ఢీకొట్టిన ప్రభావంతో రహదారి రక్షణ గోడ శిథిలమైంది.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 16 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ %ం% మైనింగ్ మరియు అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి, ప్రోటోకాల్ ఏఈఓ ఎన్. ఆనందకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి పద్మనాభరాజు, సీనియర్ సహాయకులు సూర్యనారాయణ, వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా కప్ప స్తంభము ఆలింగనం, తదుపరి నాదస్వరలతో వేదమంత్రాలతో బేడా మండపము ప్రదక్షిణ కావించి, స్వామివారి అంతరాలయ దర్శనం, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి ఆలయ ఏఈఓ ఆనంద్ కుమార్ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను బహుకరించారు.

## పట్టాలు అందక రైతు భరోసాకు నోచుకొని వీరవరం కొత్తపాలెం గ్రామాల రైతులు

- పట్టాలు మంజూరు చేయాలని వేడుకోలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన వీరవరం కొత్తపాలెం గ్రామాల రైతులకు పట్టాలు లేనందున రైతులకు అందే రైతు భరోసా ఇతర సబ్సిడీ పథకాలు నోచుకోలేకపోతున్నారని ఉమ్మడి జిల్లా మాజీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ముక్కలి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా ఇతర సంక్షేమ పథకాలు అందించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ కోరారు. గిరిజన పివిటిజి తెగకు చెందిన మేము వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నామని కానీ మాకు పట్టాలు మంజూరు చేయకపోవడం బాధాకరమని మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మాతే సోమయ్య, పాంగి నరసింగరావు, తాంబేలి శోభన్ బాబు, పాంగి కృష్ణ, తాంబేలి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వికసీత్ భారత్ 2047 ప్రతిజ్ఞ కార్యక్రమం




**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 16 :** బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆదేశాల మేరకు చినముషీడివాడ, జీవీఎంసీ 95,97వ వార్డుల బిజెపి అధ్యక్షులు చిక్కాల సతీష్ అధ్యక్షతన సోమవారం 97వ వార్డు కార్పొరేటర్ ముమ్మన క్యాంప్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పెందుర్తి బిజెపి నాయకులు, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం సాధించిన విజయాలు మరియు 2047 నాటికి బిజెపి ప్రభుత్వం సాధించదలచుకున్న, సాధించాల్సిన కార్యక్రమాలు గూర్చి వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 2021 ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో సంకల్పించిన వికసిత్ భారత్ 2047" కోసం ప్రతి కార్యకర్త ఎలా ఉండాలో..ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులగా బిజెపి అనకాపల్లి జిల్లా కార్యదర్శి పురిజాల బాలసుబ్రమణ్యం మరియు బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు, రాపర్తి దుర్గా ప్రసాద్, పీడీవీ ప్రసాద్, కాళ్ళ సురేష్, సుంకర విజయ శేఖర్, బొబ్బర నాగరాజు, కొత్తపల్లి అప్పలరాజు, విద్యాసాగర్, నాయుడు, కొప్పు గంగరాజు, జగ్గు నాయుడు, గోవిందరావు 95, 97వ వార్డుల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్, కెవిఆర్.లక్ష్మి, మాధవి, భవాని, మణి, పార్వతి, భారతి, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మౌలిక సమస్యలపై కార్పొరేటర్ బొమ్మిడిను కలిసిన సుసర్ల కాలనీవాసులు





**ఎన్ఏడి, పెన్ పవర్, జూన్ 16 :** జీవీఎంసీ 90వ వార్డు, జోగరావు వీధి మరియు సుసర్ల కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబెర్ బొమ్మిడి రమణని కలిశారు. ఈ సందర్భంగా శిదిలమైన కాలువలు, సీసీ రోడ్లు, ప్యాచ్ వర్క్ మరియు యూజి డి డ్రైన్ వర్క్ చేయవలసినదిగా కోరడమైనది. వెంటనే కార్పొరేటర్ స్థానిక నాయకులతో కలిసి ఆ ప్రాంతాలను పరిశీలించి, వెంటనే పబ్లిక్ వర్క్ అధికారులకు తెలియజేసి సమస్యను త్వరితగతిన పూర్తిచేయవసినదిగా చెప్పడం జరిగింది. స్థానిక సమస్యలు చెప్పగానే స్పదించిన కార్పొరేటర్ బొమ్మిడికి కాలనీవాలు హర్షధ్వనాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద సమయంలో ఆపద్బాంధలు..

- రేగిడి బిపిఎం.తిరుపతిరావు. మరియు ఏగులవాడ బీపీఎం. నాయుడు.





**గుమ్మలక్ష్మీపురం. జూన్ 16. పెన్ పవర్.** మండలంలో లేవిడికి కోనగూడకు మధ్యలో సోమవారం నాడు సాయంత్రం 3:00 గంటల సమయంలో డాబా హోటల్ మలుపు దగ్గర ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది. వారిలో మూటక చక్రి. %ం/శీ% జగదీష్,మరియు జెకే పాడు గ్రామ నివాసి, చందు. %ం/శీ% సుబ్బారావు %ూ, ఖ% పాడు గ్రామ నివాసి ఇద్దరు పార్వతీపురం బందువులకు గ్యాష్ బండ ఇచ్చి వస్తుండగా ఈ మలుపు దగ్గర ఆవులు గుంపు ఒకవైపు వెళుతూ మరో వైపు రోడ్డుకి అడ్డంగా పరుగెత్తటంతో ఒక్కసారిగా ద్విచక్ర వాహనంలో ఉన్న మూటక చక్రి. ఎగిరి రోడ్డు మీద పడటం తలకు బలమైన గాయం తగిలింది. చందు అనే యువకునికి తీవ్రంగా గాయాలు అయ్యాయి.డ్యూటీ ముగించుకుని అటువైపుగా వస్తున్నా ఊయక తిరుపతి రావు రేగిడి బీపీఎం మరియు,ఎగులువాడ కు చెందిన బిపిఎం.నాయుడు ప్రమాదం స్థలములో ఉన్నవారిని చూసి చలించికు పోయారు. వారు వెంటనే మానవతా దృక్పథంతో 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. ఆవాహనం రావడానికి సమయం పడుతుంది అనగానే తక్షణమే తమ స్నేహితుల సహాయంతో ద్విచక్ర వాహనంపై భద్రగిరి ఆసుపత్రికి తరలించారు. వెంటనే సంబంధిత కుటుంబీకులకు విషయం తెలియజేశారు. వారిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. సొంత వారిని కూడా పలకరించెంత సమయం లేని ఈ రోజుల్లో వారు చేసిన సహాయాన్ని అందరము ఆదర్శంగా తీసుకొని వారిని అభినందించాలని. స్థానికులు అన్నారు. బిపిఎం మాట్లాడుతూ.నిమిషం చాలా విలువైనది ప్రమాదం జరిగే గోల్డెన్ అవర్ అంటే ప్రమాదం జరిగి గంట

లోపు చాలా విలువైనదని. ఆయన అన్నారు. అలాగే ప్రతి ఒక్కరము బాధ్యతగా మానవతా దృక్పథంతో ఇటువంటి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండాలని అక్కడున్న స్థానికులకు ఒక సందేశాన్ని ఇచ్చారు.

## చింతపల్లి ప్రధాన రహదారి లో వాహనాల రద్దీ

**చింతపల్లి పెన్ పవర్ జూన్16:-** చింతపల్లి మండల కేంద్రంలో పాత బస్టాండ్ ప్రధాన రహదారి వాహనాల రద్దీతో కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు రహదారి ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న అక్రమ దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించాల్సిందిగా ఇటీవల ప్రజలకు సూచనలు జారీ చేశారు.



దుకాణదారులలో కొందరు స్పందించి తమ దుకాణ షెడ్లను తొలగించినప్పటికీ, రహదారిపై వాహనాల ప్రవాహం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. చింతపల్లి, జీకే వీధి మండలాల పరిసర గ్రామాల నుంచి ద్విచక్ర వాహనదారులు, ప్రజలు తమ అవసరాల కోసం పెద్ద ఎత్తున చింతపల్లికి వస్తుండటంతో రోడ్డు మొత్తంగా వాహనాలతో నిండిపోతోంది. చిన్నచిన్న దుకాణాల వద్ద కొనుగోలుల కోసం గుమిగూడే జనం, స్థిరంగా కదలని వాహనాలు కలిసిపోయి రహదారిపై అంతరాయంగా మారుతున్నాయి. ఫలితంగా వాహనదారులకు గమ్యస్థానాలకు చేరుకోవడం ఆలస్యం అవుతోంది. అధికారుల సూచనల మేరకు ప్రజలు మరింత చురుగ్గా స్పందించి పూర్తిస్థాయిలో సహకరిస్తేనే ట్రాఫిక్ సమస్యకు తాత్కాలిక పరిష్కారం సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

# ఆదివాసీల జీవన ప్రమాణాల్లో జన్ మన్ తో మెరుగు





- చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ పుష్పలత

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 16 :** జన్ మన్ తో ఆదివాసీల జీవన ప్రమాణాల్లో మార్పు సాధ్యమవుతుందని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జన్ జాతీయ్ గౌరవ్ వర్ష్ వేడుకలలో భాగంగా సోమవారం చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని చిన్నగడ్డ గ్రామంలో ఎంపీడీవో యు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజనుల జీవిత ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ మన్ కార్యక్రమం ఒక విప్లవాత్మక చర్యని అన్నారు. ఆదివాసి పి.వి.టి.జి. ప్రజలకు శాశ్వత గుర్తింపు కల్పించేందుకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు మంజూరు చేయడం, గ్రామానికి అవసరమైన సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు వంటి మౌలిక వసతుల కల్పనకూ చర్యలు చేపట్టబడుతున్నాయని వివరించారు. జన్ మన్ కార్యక్రమం కేవలం మౌలిక వసతులకే పరిమితమయ్యేదిగా కాకుండా, ఆర్థిక, సామాజిక, డిజిటల్, విద్యా రంగాలలో కూడా గ్రామాభివృద్ధికి పునాది వేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగా జన్ ధన్ యోజన ద్వారా ప్రతి కుటుంబానికి బ్యాంక్ ఖాతాలను ప్రారంభించి, ప్రభుత్వ నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు సదుపాయం కల్పించబడుతుందన్నారు. అలాగే, బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ద్వారా బాలికల సంక్షేమం, విద్య, రక్షణపై అవగాహన పెంచే కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక, గ్రామ యువతకు డిజిటల్ విద్య, నైపుణ్య అభివృద్ధి శిక్షణలు, వ్యవసాయానికి ఆధునిక పద్ధతుల పరిచయం వంటి కార్యక్రమాలు కూడా జన్ మన్ లో భాగంగా చేపట్టబడనున్నాయని వెల్లడించారు. ఈ అవకాశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ జీవన శైలిని మెరుగుపరచుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సేవలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం మేజర్ పంచాయతీ సచివాలయం %-% 1 వద్ద ప్రభుత్వం 90% సబ్సిడీతో అందించే వరి విత్తనాలను కూటమి పార్టీ నాయకులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ రమణ, జనసేన నాయకుడు కృష్ణమూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ విజయ క్రిష్ణన్



**282 అర్జీలు స్వీకరణ**

**శాఖల వారీగా సమీక్ష**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జూన్ 16:**జిల్లాలో ప్రజల ఫిర్యాదులు వేగంగా పరిష్కారమవ్వాలన్న దృష్టితో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె ఈ సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మిలు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 282 అర్జీలు అందగా, శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్నవి, పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సినవిని కలెక్టర్ సమీక్షించారు.

**వినతిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడండి**

అర్జీల పరిష్కారానికి సంబంధించి అధికారులు నేరుగా అర్జీదారులతో మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. పరిష్కారమైన అర్జీలను దరఖాస్తుదారులకు తెలపాలని, పరిష్కారం కాకపోతే కారణాలు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఈ విధానంతో అర్జీలు మళ్లీ ఓపెన్ కాకుండా నిరోధించవచ్చన్నారు.

**గ్రామస్థాయి నుంచే సమస్యల పరిష్కారం**

డివిజన్, మండల, గ్రామస్థాయిల్లో నిర్వహించే పీజీఆర్ఎస్ సమావేశాలకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు.

ప్రతి శాఖ అధికారి తన శాఖకు సంబంధించిన అర్జీలను రోజువారీగా పర్యవేక్షించి, గడువులోపు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**పలుకుబడి ఉన్న అధికారుల హాజరు**

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జి. రామారావు, ఎక్సైజ్ అధికారి వి. సుధీర్, పర్యాటక శాఖ అధికారి కె. మనో రామ, ఎపీఈపిడిసిఎల్ ఎస్.ఈ. ప్రసాద్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను నియమించిన ప్రభుత్వం

**ప్రధానమంత్రి రాకతో జీవీఎంసీ కమిషర్ సీట్ భర్తీ చేసిన ప్రభుత్వం**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 16:** ప్రధానమంత్రి రాకతో యోగ దినోత్సవ సందర్భంగా విశాఖపట్నం జీవీఎంసీ కమిషనర్ ను నియమించడంతో సుదీర్ఘకాలం పాటు జీవీఎంసీ కి కమిషనర్ లేని లోటు తీరనుంది. జీవీఎంసీ కమిషనర్ గా రాజమహేంద్ర వరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేసిన కేతన్ గార్గ్ రాజస్థాన్‌కు చెందినవారు. ఆయన 2018 బ్యాచ్ ఐఏఎస్అధికారి. ఆయన అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విజయనగరం, రాజంపేటలో వివిధ హొదాలలో పనిచేశారు.



## ఈనెల 18న రెంటపాళ్ళకి మాజీ సీఎం వైయస్ జగన్

**తాడేపల్లి: జూన్ 16. పెన్ పవర్.** కూటమి ప్రభుత్వంలో పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామ ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఈ నెల 18న వైయస్ జగన్ పరామర్శించనున్నట్లు మాజీ మంత్రి, గుంటూరుజిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు వెల్లడించారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రెంటపాళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా వైయస్ జగన్ ఆవిష్కరిస్తారని తెలిపారు. వైయస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. శాంతిభద్రతల పేరుతో పోలీసుల ద్వారా వైయస్ జగన్ రాకపై ఆంక్షలు విధించేందుకు సిద్దమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంకా ఆయనేమన్నారంటే...**

సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకి వైయస్ జగన్ వెళ్తున్న నేపథ్యంలో పోలీసులు స్థానిక వైయస్సార్‌సీపీ నాయకులను పిలిపించి చిత్రవిచిత్రమైన ఆంక్షలు విధిస్తున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ ఎటువంటి బహిరంగ సభలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రెంటపాళ్ళకు వెళ్ళడం లేదు. చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్నా కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది. అసలు వైయస్ జగన్ ఇంటి గడప దాటి బయట కాలు పెడితేనే చంద్రబాబు, లోకేష్‌కి నిద్ర పట్టడం లేదు. పొగాకు రైతులను పరామర్శించడానికి పొదిలి వెళితే అలజడి సృష్టించడానికి కొంతమంది మహిళలను మోహరించి నల్ల బెలూన్లతో నిరసనకి దిగారు. మా కార్యకర్తలు, అమాయక రైతుల మీద టీడీపీ గూండాలతో దాడులు చేయించారు. తిరిగి మా నాయకులపైనే అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారు.

**వైయస్ జగన్ పర్యటనను అడ్డుకుంటే సహించం**

ఇటీవలే వ్యాపారి గుత్తా లక్ష్మీనారాయణ పోలీసుల వేధింపులు భరించలేక విషం తాగి ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్నారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక మా నాయకులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే వారికి భరోసా ఇచ్చేందుకు వైయస్ జగన్ వెళ్తున్నారు. ఆయన వెళ్లి పరామర్శిస్తే పోలీసుల దుశ్చర్యలు ప్రపంచానికి తెలిసిపోతాయనే భయంతో వైయస్ జగన్ పర్యటనలపై ఆంక్షలు విధించి అడ్డుకోవాలని చూస్తున్నారు. ఈ దేశంలో ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ప్రతి పౌరుడికీ ఉంది. దాన్ని కాలరాసేందుకు ప్రయత్నించడం అప్రజాస్వామికం. చంద్రబాబు, లోకేష్ ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి. వైయస్ జగన్ పర్యటలను అడ్డుకోవాలని చూడటం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నా.

**అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారు**

పొదిలిలో వైయస్ జగన్ వెంట రైతులు, మా పార్టీ కార్యకర్తలు వేలాది మందితో ర్యాలీగా వెళ్తుంటే పోలీసులు నిరసనకు ఎలా పర్మిషన్ ఇచ్చారు? వైయస్ జగన్ పర్యటనల్లో ఏరోజూ శాంతి భద్రతల సమస్య రాలేదు. మా నాయకుడి ర్యాలీ మీద కోడిగుడ్లు, రాళ్లు, చెప్పులు విసిరి ఎలాగైనా శాంతి భద్రతల సమస్య సృష్టించి ఆయన పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారు. మిర్చి రైతులను పరామర్శించడానికి గుంటూరు మిర్చి యార్డుకి వెళ్లినప్పుడు, సత్యసాయి జిల్లా రామగిరి పర్యటనకు వెళ్లినప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కి కనీస భద్రత కూడా కల్పించకుండా ఇబ్బంది పెట్టాలని చూశారు. ఇంకా చూస్తూనే ఉన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెళ్తున్న ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడానికి భావోద్వేగాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. భద్రత కల్పించకుండా ఇబ్బందులు పెడుతున్నారు. అధికారం చేతుల్లో ఉంది కదా అని పోలీసులను ఉసిగొల్పి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఈ ప్రభుత్వానికి మంచిది కాదని సీఎం చంద్రబాబు తెలుసుకోవాలి.

## తల్లికి వందనం నగదు కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

- సర్వర్ డౌన్, క్యాష్ లేదు" బోర్డులు లబ్ధిదారులకు కష్టాలు



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 16 :-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన "తల్లికి వందనం" పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ అవుతున్నప్పటికీ, ఈ సొమ్మును పొందడానికి వారు పడుతున్న కష్టాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నగదు తమ ఖాతాల్లో పడిందని తెలిసిన వెంటనే, మండలంలోని అన్ని ప్రాంతాల నుంచి తల్లులు బ్యాంకులు, ఏటీఎంల వద్దకు పరుగులు పెడుతున్నారు. అయితే, అక్కడ వారికి ఎదురవుతున్న పరిస్థితులు వారి ఆశలను నిరాశగా మారుస్తున్నాయి. బ్యాంకుల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నా లావాదేవీలు ఆలస్యం కావడంతో తల్లులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకులు, ఏటీఎంల వద్ద నెమ్మదిగా కదిలే క్యూలైన్లు, తరచుగా కనిపించే "సర్వర్ డౌన్, క్యాష్ లేదు" బోర్డులు వారి సహనానికి పరీక్ష పెడుతున్నాయి. "పొద్దునే బ్యాంకు ఎదుట వచ్చినా మధ్యాహ్నం అయినా తన వంతు రాలేదు," అని ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. మరో తల్లి అయితే, "ఇది మూడో రోజు, పనులు వదిలేసి వస్తున్నా, ఏటీఎంలో ఇంకా డబ్బు రాలేదు," అంటూ తన నిరాశను వెల్లడించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధ తల్లుల పరిస్థితి మరింత దయనీయం. రవాణా ఖర్చులు భరించి బ్యాంకుల వద్దకు వస్తే, చివరకు ఖాళీ చేతులతో వెనక్కి వెళ్లాల్సి వస్తుండడం వారిని కలచివేస్తోంది. ఈ పరిస్థితులపై పలువురు మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం, బ్యాంకింగ్ వ్యవస్థ తక్షణమే స్పందించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ బ్యాంకింగ్ వాహనాలు, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, "తల్లికి వందనం" పథకం లబ్ధిదారులకు నగదును సులభంగా అందేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రింతాడ పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షునిగా కొయ్యం ఇమ్మానియేల్

పార్టీ అభివృద్ధి కోసం అంతఃకరణ శుద్ధితో పనిచేస్తా



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షునిగా కొయ్యం ఇమ్మానుయేల్( సిద్దు)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. సోమవారం కోర్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు సమక్షంలో పంచాయితీ జనసేన పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం అధిష్టానం ఆదేశాల మేరకు అంతఃకరణ శుద్ధితో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అధిష్టానం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య సూచనల మేరకు పనిచేస్తానని వివరించారు.

# అసత్య ప్రచారాలు మానుకోండి

## మా చేతకానితనం అనుకోకండి -కఠిన చర్యలు తీసుకుంటాం

## మాకు మీరు పోటీయే కాదు -కష్టపడటం తప్ప మాకు ఏమీ తెలియదు

## శ్రీ వివేక కళాశాల యాజమాన్యం



**కందుకూరు పెన్ పవర్ జూన్ 16**

ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని శ్రీ వివేకా కళాశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు అన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షలలో కందుకూరు శ్రీ వివేక జూనియర్ కాలేజ్ లో పరీక్షలు రాసిన కందుకూరు లోని ఓ ప్రైవేట్ కళాశాల విద్యార్థుల పరీక్ష పేపర్లు ట్యాంపరింగ్ జరిగిందన్న విషయంపై సోషల్ మీడియాలో,పలు పత్రికల్లో ఈమధ్య వస్తున్న అసత్య వార్తలను ఖండిస్తూ సోమవారం శ్రీ వివేకా జూనియర్ కాలేజ్ యాజమాన్య సిబ్బంది మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వివేక జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా కళాశాల మీద వేరే ప్రత్యర్థి కళాశాల వాళ్ళు అనేక అసత్య వార్తలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మా మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని,మేము 2004లో శ్రీ వివేక కాలేజీ స్థాపించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు కూడా ఈ కందుకూరు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద,మధ్యతరగతి విద్యార్థులకు మేము ఉన్నతమైనటువంటి విద్యను అందిస్తూ విశేషమైనటువంటి కృషి చేస్తున్నామని అన్నారు.కాబట్టి మేము అందించేటటువంటి విద్యని మా విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరిస్తున్నారని,వాళ్ళ యొక్క ప్రోత్సాహంతోటి మేము ముందుకు పోతున్నామన్నారు. వాళ్ల యొక్క ఆదరాభిమానాలు చూసి ఓర్వ లేనటువంటి ప్రత్యర్థి కాలేజీ వాళ్ళు మా మీద అబద్ధపు వార్తలు ఒక పత్రికలోనే వచ్చేలా చేస్తూ..ఈ మధ్య ఒక ప్రముఖ దిన పత్రిక లో వచ్చిన అబద్ధపు వార్తలను ఖండిస్తున్నామన్నారు.ఆ వార్తలో నిజం లేదని అన్నారు. అధికారులతోటి రాజకీయ నాయకుల తోటి లాలూచీపడి కోట్ల రూపాయలలో ముడుపులు చెల్లించినట్లు రాసిన వార్తలో ఏ మాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏ అధికారులతో కానీ, రాజకీయ నాయకులతో కానీ లాలూచీ పడలేదని, ఇప్పటివరకు కూడా ఏ అధికారితో గాని మాట్లాడింది లేదని అన్నారు. తప్పు చేయాల్సిన అవసరం మాకు లేదని అన్నారు. ప్రత్యర్థి కాలేజీ వాళ్లు వారికి అనుకూలమైన ఓ దినపత్రికలో రోజు ఇలా అబద్దపు వార్తలు ప్రచారం చేయడం సబబు కాదని హెచ్చరించారు. అలాగే విచారణ కమిటీ ఎవరికి తెలియకుండా వచ్చారన్న విషయంలో కూడా వాస్తవం లేదని తెలిపారు.మా వరకు మేము కఠినంగా ఉంటామని విద్యార్థుల భవిష్యత్తు ను పాడు చేసే విధమైన తప్పుడు చర్యలు మేము చెయ్యమని,చెయ్యబోమని ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని ఆ అవసరం కూడా మాకు లేదని స్పష్టం చేశారు. విచారణ కమిటీ నివేదిక ఇవ్వకముందే ఇలాంటి అసత్యపు ప్రచారాలు, వార్తలు రాస్తే ఇక మీదట ఊరుకోబోమని మా ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే విద్యాసంస్థల డైరెక్టర్ బి. నరేంద్రబాబు మాట్లాడుతూ పోటీతత్వం అనేది కళాశాలల మధ్య ఉండాలని పరీక్షల ఫలితాల మధ్య ఉండాలే తప్ప పిల్లల భవిష్యత్ మీద కాదని అన్నారు. మాకు ఆ కాలేజీ పోటీయే కాదని కాంపిటేటివ్ పరీక్షలలో మా విద్యార్థులు ప్రతి ఏడాది మంచిర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు.మా కాలేజ్ పిల్లలకు వస్తున్న జాతీయ ర్యాంకులను తట్టుకోలేక ఓర్వలేక నే ఇలా ప్రత్యర్థి కళాశాల వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.ఏదో ఒక పత్రికను అడ్డం పెట్టుకుని ప్రతిరోజూ ఇలా అసత్య వార్తలను రాపించడం సబబు కాదన్నారు. ఇంతవరకు మీడియా సమావేశం పెట్టకపోవడానికి కారణం మా చేతగానితనం కాదని, పూర్తిగా విచారణ కమిటీ నివేదిక సమర్పించిన తర్వాతే దీని గురించి మాట్లాడాలని అనుకున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం లేకుండా విచారణ కమిటీ పూర్తి నివేదిక లేకుండా, ఇలా పత్రికలలో గాని సోషల్ మీడియాలో కానీ మా ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీ వివేకా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూర్తి నిజా నిజాలు తెలుసుకోకుండా పత్రికలలో అవాస్తవాలు ప్రచురించడం సబబు కాదని అన్నారు.

# యోగాంధ్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్,జూన్ 16**

విశాఖలో ఈనెల 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై, సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇతర శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు. యోగాతో మానసిక ప్రశాంతత ఏకాగ్రత లభిస్తుందని అన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు జరిపితే జైలుకే!

## పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వేమన



**పొదిలి, పెన్ పవర్, జూన్ 16**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన హెచ్చరించారు సోమవారం సాయంత్రం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో లాడ్జిల నిర్వాహకులతో సమావేశం జరిపారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమన మాట్లాడుతూ పట్టణంలోని లాడ్జిల నిర్వాహకులు నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు అలా కాకుండా లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఎస్ ఐ వేమన హెచ్చరించారు.

# మార్కాపురం నియోజకవర్గ పరిశీలకునిగా కనుమూరి బాజి

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 16**

సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నేత కనుమూరి బాజి చౌదరిని మార్కాపురం నియోజకవర్గ పరిశీలకునిగా టిడిపి అధిష్ఠానం నియమించింది.ఈయనల గతంలో నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గ పరిశీలకునిగా పనిచేసి రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించారు. తదుపరి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. ప్రస్తుతం క్యాబినెట్ లో మంత్రిగా బిసి జనార్ధనరెడ్డి ఉన్నారు. మార్కాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకునిగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు బాజి చౌదరి ధన్యవాదములు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బాజి తెలిపారు.



# షోయబ్‌ను అభినందించిన సిద్ధార్థ యాజమాన్యం





**కందుకూరు పెన్ పవర్,జూన్ 16**

పట్టణంలో రైతు బజారు సెంటర్ లో 7 లక్షల విలువ చేసే బంగారం ను పోయిన విషయం తెలిసిందే.అయితే ఆ బంగారం సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న మా విద్యార్థి షోయబ్ కు దొరకటం దొరికిన బంగారం ను నిజాయితీగా పోలీసులు కు అప్పగించారు. ఈ విధంగా చేసినందుకు షోయబ్ నిజాయితీకి అందరూ ప్రశంసించారు. అందులో భాగంగా సోమవారం పాఠశాలలో కరస్పాండెంట్ గొర్రెపాటి రామారావు చిన్న వయసులో ఇంత నిజాయితీగా ఉండటం అనేది అరుదుగా ఉంటుంది నిజంగా ప్రతి విద్యార్థి షోయబ్ ను ఆదర్శంగా తీసుకోవాలని చదువుల్లో కూడా ఉన్నతంగా రాణించాలని అభినందిస్తూ ఇలా చేసినందుకు తొమ్మిదవ తరగతిలో పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ కనిపిస్తూ పాఠశాల కరస్పాండెంట్ ప్రకటించారు. తదనంతరం ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండ్ రామారావు విద్యార్థికి శాలువా పుష్పగుచమిచ్చి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు, ఉపాధ్యాయులు ఆ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

# సచివాల ఉద్యోగస్తుల బదిలీలను పునః పరిశీలించాలి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 16:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తేదీన విడుదల చేసిన ఉద్యోగస్తుల బదిలీలను పునః పరిశీలించాలని కందుకూరు పురపాలక సంఘంలోని సచివాలయ ఉద్యోగస్తులు సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తున్న సచివాలయ ఉద్యోగస్తులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని అయితే ఆ బదిలీలు ఒకే మండలంలో కాకుండా ఇతర మండలాలకు కూడా బదిలీ చేస్తున్నట్లు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అలా చేయటం వల్ల దాదాపు 100 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి వస్తుందని, మాకు వస్తున్న జీతాల ప్రకారం సాధ్య పడదని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా విడుదల చేసిన జీవోను పునః పరిశీలించి ఒకే మండలంలో బదిలీలు జరిగేలా చూడాలని సబ్ కలెక్టర్ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీహరి, మహేష్, నాగరాజు, టీ.కిరణ్, సుప్రజ, శ్రీలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం జరిగే ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

## ఏ శ్రీనివాసరావు ఎం.ఈ.ఓ



**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, జూన్ 16**

వెంగలళ్ రెడ్డి నగర్ సత్తెనపల్లి భవిత కేంద్రము నందు ప్రతి సోమవారము జరిగే ఫిజియో థెరపి క్యాంపులో భాగంగా సోమవారం క్యాంపు నిర్వహించారు. ఈ ఫిజియోథెరపీ క్యాంపునకు సత్తెనపల్లి మండలంలోని రూరల్ మరియు మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు హాజరయ్యారు. ఈ క్యాంపునకు స్థానిక మండల విద్యాశాఖ అధికారులు ఏ శ్రీనివాసరావు మరియు రాఘవేంద్ర రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలను ప్రతి సోమవారం జరిగే ఫిజియోథెరపీ క్యాంపుకు తీసుకొని వచ్చి వారి సేవలు వినియోగించుకోవలసిందిగా కోరారు. అంతేకాకుండా మండల పరిధిలో ఉన్నటువంటి ఫిజియో థెరపీ మరియు వినికిడి లోపము, ఆటిజం, ఏడి హెచ్డి మొదలైనటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు భవితా కేంద్రం యొక్క సేవలను వినియోగించు కోవలసిందిగా కోరారు. ఈ క్యాంపులో భవిత కేంద్రం రిసోర్స్ టీచర్స్ ఏవి శ్రీనివాస్, విజయ్ కుమారి టీచర్ ఫిజియోథెరపీ డాక్టర్ కే కుమారి మరియు ఎంపీపీ ఎస్ వి ఆర్ నగర్ హెచ్ఎం బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మరియు తల్లిదండ్రులు హాజరవ్వడం జరిగింది.

# వేటపాలెం తహశీల్దార్ గోపికృష్ణ బాధ్యతలు స్వీకరణ

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 16**

చీరాల తహశీల్దార్ గోపికృష్ణ సోమవారం వేటపాలెం తహశీల్దార్ అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు వేటపాలెం తహశీల్దార్ గా ఉన్న పార్వతిపై పలు ఆరోపణలు రావడంతో కలెక్టర్ ఆమెను సీసీఎల్ఏకి సరెండర్ చేసి గోపికృష్ణకు వేటపాలెం అదనపు బాధ్యతలు అప్పగించారు. గోపికృష్ణ మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని, రెవెన్యూ పరంగా ఎవరికి ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com



# ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాసిరకం చిరుతిండ్లతో రోగాల బారిన బాల్యం



### దుకాణాల్లో నాణ్యత లేని చిరుతిండ్లు ప్యాకెట్ తినుబండారాలతో పొంచి ఉన్న ముప్పు చిన్నారుల పాలిట శాపాలుగా మారుతున్న వైనం కనీసం తనిఖీలు నిర్వహించని అధికారులు

**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, జూన్, 16**

చిన్నపిల్లలు చిల్లరకొట్టు కనబడితే చాలు.. చాక్లెటో, బిస్కటో అడుగుతుంటారు. మనం కూడా చిన్నపిల్లలు కదా అని కొని ఇస్తుంటాం. కాని ఇదే ఇప్పుడు చిన్నారుల ఆరోగ్యం పాలిట శాపాలుగా మారుతున్నాయి. నిత్యం మనం తింటున్న ఆహార పదార్థాలతో పాటు గాలి, నీరు అన్నీ కల్తీమయం అవుతున్నాయి. కొందరు అక్రమార్కులు అడ్డదారులు తొక్కుతూ ప్రతిదీ కల్తీ చేసి అక్రమార్జనతో సొమ్ము చేసుకునేందుకుగాను సిద్ధం అవుతున్నారు. నిత్యం వినియోగించుకునే పదార్థాలతో పాటు చిన్న పిల్లలు తినే పదార్థాలను సహితం కల్తీ చేస్తున్నారు. రంగురంగు ప్యాకెట్లు ఆకర్షణీయంగా తయారు చేసి అమ్ముతున్నారు. పైన ఎంతో ఆకర్షణీయంగా కనిపించే ప్యాకెట్లలో కల్తీ అయిన ఆహార పదార్థాలు చిన్నారులు తినడం వలన పిల్లలు అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుంది. నిజమైన కంపెనీల ప్యాకెట్లను తలదన్నే విధంగా డూప్లికేట్ ప్యాకెట్లు ఎంతో ఆకర్షణతో దర్శనమిస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో దుకాణాలు ఉండటంతో వ్యాపారులు పిల్లలను ఆకట్టుకొనే విధంగా కార్టూన్ బొమ్మలను ప్రచురించి ఆకర్షణీయంగా వుండే రంగులతో తయారు చేస్తున్నారు. దుకాణాల ముందు దండలుగా అలాంటి ప్యాకెట్లను వేలాడదీయటం, అవి చూసిన చిన్నారులు ఆప్యాకెట్లు కొనుగోలు చేసి అందులోని నాసిరకం పదార్థాలను తింటున్నారు. కల్తీ చేసిన ఆహార పదార్థాలను తినవద్దని వైద్యులు, పెద్దవాళ్లు చెప్తున్నా తెలిసీతెలియని వయస్సులో ఉన్న చిన్నారులు మాత్రం వాటిని తినడం మానడం లేదు.

**వ్యాపారమే లక్ష్యంగా కల్తీ ..**

కేవలం వ్యాపారమే లక్ష్యంగా చేసుకొని అక్రమార్కులు చిరుతిండ్లను విచ్చలవిడిగా మార్కెట్ లోకి తీసుకువస్తున్నారు. స్నాక్స్ ప్యాకెట్లుగా వాటిని చెలామణి చేస్తూ విక్రయిస్తున్నారు. కనీసం ప్యాకెట్లపై తయారు చేసే చిరునామా గానీ, తయారీ తేదీ గానీ, గడువు ముగియు తేదీ గానీ, తయారికి ఎం ఉపయోగించారో ముడిపదార్థాల వివరాలు గానీ కనిపించవు. కనిపించినా అర్థం కాని రీతిలో ప్రచురించి ఉంటాయి. కొన్ని ప్యాకెట్లపైన అయితే ప్రముఖ కంపెనీల పేర్లను పోలి ఉండే పేర్లతో ప్రచురించి ఉంటాయి. ఇలాంటి నకిలీ ప్యాకెట్లు విచ్చలవిడిగా అమ్ముతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఎక్కడా ఎలాంటి దాడులు చేసినట్లుగాని అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టినట్లు గానీ లేదని చిన్నారుల తల్లిదండ్రులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**నాసిరకం ఆహారంతో అనారోగ్యం..**

నాసిరకం, నాణ్యత లేని ఆహారం తినడం వలన ఆనారోగ్యానికి గురికావాల్సి వస్తుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉండేదుకుగాను ఆహార పదార్థాలపై పలు రకాల రసాయనాలు కలపడం, ఆకర్షణీయంగా కనిపించేందుకు హానికరమైన రంగులను వినియోగించడం చేస్తుంటారు. అలాంటి పదార్థాలను తినడం వలన పిల్లలకు భవిష్యత్తులో ఊబకాయం, వయసుతో నిమిత్తం లేకుండా బి.పి. షుగర్లు వచ్చి అనారోగ్యం పాలు కాక తప్పదు. చిన్నపిల్లలు అలాంటి కల్తీ ఆహారం తినకుండా వాటికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి తయారీదారులపై సంబంధిత అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో దాడులు చేసి చర్యలు తీసుకోవలిసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. మరి అధికారులు స్పందిస్తారో లేదో వైచి చూద్దాం......

పెన్ పవర్

గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పల్నాడు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 16:**

పల్నాడు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించినట్టు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు %।.జు.ఐ% ప్రకటించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ చర్యలు అమలు అయ్యాయని వెల్లడించారు. నవోదయం ప్రారంభ సమయంలో నరసరావుపేట, క్రోసూరు, మాచర్ల, ఈపూరు స్టేషన్ల పరిధిలోని 28 గ్రామాల్లో నాటు సారా ముళ్లు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 12 గ్రామాలు (ఎ) కేటగిరీ, 6 గ్రామాలు (బి) కేటగిరీ, 10 గ్రామాలు (సి) కేటగిరీగా గుర్తింపు పొందాయి. అవగాహన కార్యక్రమాలు: మొదటి దశలో 116 అవగాహన సదస్సులు నిర్వహించగా, నాటు సారా ప్రమాదాలను వివరించే ప్రచార రథం ఊరూరా తిరుగుతూ ప్రచారం చేసిది. రెండవ దశలో విస్తృతంగా దాడులు నిర్వహించి: 32 కేసులు నమోదు చేసారు, 21 మంది నాటు సారా ముద్దాయిలను అరెస్టు చేసారు, 138 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు, 11,400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసంచేసారు, మరియు ఐదు బెల్లం కేసులలో ముద్దాయిలను గుర్తించి అరెస్టు చేసినారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా (19) పాతకేసుల ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచి రిమాండ్ కు తరలించారు. అవి నరసరావుపేట ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో (08) మంది ముద్దాయిలు, క్రోసూరు ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో (01) ముద్దాయి, మాచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో (10) ముద్దాయిలను అరెస్టు చేసినారు. గత నాలుగు సంవత్సరముల నుండి పాత కేసుల్లో ఉన్న (150) మంది ముద్దాయిలను మరియు (30) మందిని అనుమానితులను గుర్తించి వారిపై నిగా పెట్టినారు మరియు నవోదయంలో భాగంగా (123) మంది ముద్దాయిలను సత్ప్రవర్తన క్రింద %ఏ/రీ 129 ఔశ్రీఐఐ% ప్రకారం తాసిల్దార్ కార్యాలయాల్లో బైండ్ ఓవర్ చేసినారు. ప్రస్తుతము మొత్తము నాటు సారాలో (160) మంది బైండ్ ఓవర్లు అమల్లో ఉన్నవి. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు కొత్త పుల్లారెడ్డిగూడెం, మోరసపెంట, హసనాబాద్ తండా మరియు చింతల తండాలలో పోలీసు వారితో పాటు సారా పై దాడులు నిర్వహించి కార్డెన్ సర్చ్ చేసినారు. నిరంతర నాటు సారా సంబంధిత గ్రామాల్లో మరియు అటవీ ప్రాంతాలలో డ్రోన్ సాయంతో నిరంతర నిఘా పెట్టినారు. బెల్లం వ్యాపారులందరికీ నోటీసులు ఇచ్చినారు, ముద్దాయిలు వివరాలు వ్యాపారులకు ఇచ్చి వారికి బెల్లం అమ్మ వద్దని తెలియజేసినారు. మరియు నాటు సారా తయారీలో ఉన్నవారికి బెల్లం సరఫరా చేసిన ఒక బెల్లం వ్యాపారిని అరెస్టు చేసినారు. ఇప్పటికీ ఆయా ప్రాంతాల్లో నాటు సారా వృత్తిగా బ్రతుకుతున్నా వారికి చైతన్యం కల్పించి ప్రత్యన్మయముగా ఉపాధి కల్పించటకు కలెక్టర్ సూచనల ప్రకారం (57) మందిని గుర్తించి అందులో అర్హుల అందరిని ధ్రువీకరించి %ఈష్ట్రఈజు% వారి సహకారంతో (23) మందికి ప్రత్యామ్నాయ గా వారి కుటుంబాలకు 29,40,000 మొత్తమును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉపాధి మరియు లోన్ రూపంలో వారికి అందించినారు. నవోదయం 2.%౦% లో భాగంగా గుర్తించిన (28) గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా, (9) మండలాలను నాటు సారా రహిత మండలాలుగా గుర్తించడంతో పల్నాడు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించటం జరిగిందన్నారు. మార్పు వచ్చిన గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగాలని, నాటు సారా పునరుత్పత్తి చర్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించినారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి సహకారంతో నాటు సారా పునరాత్పత్తి మరియు పునరావతారం కాకుండా ప్రతిష్టమైన ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, కె. శ్రీనివాసరావు, గుంటూరు, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ (%ఐఊఓ%), మంగళగిరి, ఎం.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ (%జూశ్రీఓఊ%) గుంటూరు, ఎం.రవి కుమార్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆర్.డి.ఐ పల్నాడు జిల్లా, డిస్ట్రిక్ట్ పంచాయతీరాజ్ పల్నాడు జిల్లా, డిస్ట్రిక్ట్ ట్రైబల్ ఆఫీసర్, పల్నాడు జిల్లా, డిస్ట్రిక్ట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మణికంఠ, అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. సూర్యనారాయణ, (%జూశ్రీఓఊ%) గుంటూరు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. రవీంద్ర, నరసరావుపేట మరియు ఎక్సైజ్ స్టేషన్లో ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీకోసం

## - జిల్లా ఎస్పీ ఆర్ .గంగాధరరావు.











**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,16:**

ప్రజా సమస్యలను చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి నిర్ణీత సమయంలోపల పరిష్కారం అందించే లక్ష్యంగా "మీకోసం" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్., అన్నారు. ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సామాన్య ప్రజలు రాగా వారందరి యొక్క సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యను విని సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ జీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు ఫిర్యాదుల స్వీకరించారు. ఈరోజు మొత్తం 42 ఫిర్యాదులు అందాయి. ఈరోజు అందిన ఫిర్యాదులలో గుడివాడ నుండి పద్మా అనే వివాహిత వచ్చి తనకు వివాహం జరిగి నాలుగు సంవత్సరాలు అవుతుందని, ఇంతవరకు పిల్లలు లేరనే కారణంతో తన భర్త విడాకులు ఇవ్వాలని చూస్తున్నాడని, న్యాయం చేయమని ఫిర్యాదు. చల్లపల్లి నుండి వీరయ్య అనే వృద్ధుడు వచ్చి తన భార్య సంవత్సరం క్రితం మరణించిందని, తనకు ఇద్దరు కుమారులు ఉండగా ఆస్తిని పంచి వేయడం జరిగిందని, తన బాగోగులు చూసుకోమని కుమారులను అడుగుతుంటే ఆదరించకపోగా శారీరకదాడికి పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. గన్నవరం నుండి వనజ అనే యువతీ వచ్చి ఉద్యోగం పేరుతో తమ దగ్గర బంధువులు డబ్బులు తీసుకొని మోసం చేశారని న్యాయం చేయమని ఫిర్యాదు. నాగాయలంక నుండి శరత్ అనే వ్యక్తి వచ్చి వారి సరిహద్దుదారులు వారింటికి వెళ్లడానికి దారి ఇవ్వకపోగా అడిగినందుకు దూషణకు పాల్పడుతూ, శారీరక దాడి చేస్తున్నారని రక్షణ కల్పించి న్యాయం చేయమని ఫిర్యాదు.

# పంట కాలువలు, డ్రైనేజీల అభివృద్ధికి చర్యలు





**చల్లపల్లి పెన్ పవర్ జూన్ 16**

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో పంట కాలువలు, డ్రైనేజీల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన పంట కాలువలు, మురుగు కాలువల్లో ఆపరేషన్స్ అండ్ మైంటెనెన్సు నిధులతో తూటికాడ, గుర్రపు డెక్క నిర్మూలన పనులు చురుకుగా సాగుతున్నాయి. వేములపల్లి, యార్లగడ్డ, వక్కలగడ్డ, చల్లపల్లి, పుచ్చగడ్డ, దేవరకోట వరకూ పన్నెండు కిలోమీటర్లు ప్రవహించి ఆయకట్టు మురుగును గుండేరులో కలిపే చిల్లలవాగు డ్రైనేజీలో స్ప్రేయింగ్ పనులు ఘంటసాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘంటసాల మండలం దేవరకోటలో పరిశీలించారు. రైతులకు వ్యవసాయ సీజనులో ఏ విధమైన ముంపు సమస్య తలెత్తకుండా పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు. అవనిగడ్డ మండలం మోదుమూడిలో దివి ఈస్ట్ సెక్షన్ పరిధిలోని 1,1ఏ,2,3 నెంబర్ల పంట కాలువల్లో సాగునీటి సంఘం -203 ఆధ్వర్యంలో తూటి కాడ, గుర్రపు డెక్క నిర్మూలనకు ఓ అండ్ ఎం నిధులతో కెమికల్ స్ప్రేయింగ్ పనులు చేపట్టారు. కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ ఏఈఈ దోవారి విజయ్ కుమార్, రైతులు ఈ పనులు పర్యవేక్షించారు. కోడూరు మండలం వీ.కొత్తపాలెం, జయపురం గ్రామాల పరిధిలోని సాగునీటి సంఘం-204 ఆధ్వర్యంలో దివి ఈస్ట్ సెక్షన్ పరిధిలోని 4,5,6,7 పంట కాలువల్లో తూటికాడ, గుర్రపు డెక్క నిర్మూలనకు కెమికల్ స్ప్రేయింగ్ పనులు ప్రారంభించారు. ఈ పనులను నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, ఇరిగేషన్ శాఖ ఏఈఈ దోవారి విజయ్ కుమార్, రైతులు పర్యవేక్షించారు.

# తమ సమస్యలను విన్నవించుకున్న 52 మంది అర్జీ దారులు

**అర్జీలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం చూపాలి: జిల్లా ఎస్పీ**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 16:**

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 52 మంది అర్జీదారులు కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, ఆర్ధిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. చట్టపరంగా విచారించి పరిష్కారం చూపుతామని అర్జీదారులకు ఎస్పీ భరోసా కల్పించారు."ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని, అర్జీలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతి టు అమలాపురం

**అమలాపురం మున్సిపల్ కమీషనర్ గా నిర్మల్ కుమార్**

**పట్టణం ఏదైనా అభివృద్దే ధ్వేయం కమీషనర్ నిర్మల్ కుమార్**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 16**

అమలాపురం మున్సిపల్ కమీషనర్ గా వడాలశెట్టి నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం 1.30 లకు అమలాపురం మున్సిపల్ కార్యాలయలోని తన ఛాంబర్ లో కమీషనర్ నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన నిర్మల్ కుమార్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ అమలాపురం పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన కమీషనర్ నిర్మల్ కుమార్ చెప్పారు. ఇప్పుడు అమలాపురం పట్టణం జిల్లా కేంద్రంగా మారిన నేపథ్యంలో మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ముఖ్యంగా రక్షిత మంచి నీటి సరఫరా, రహదారుల నిర్మాణం, పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ పట్టణం ఏదైనా అభివృద్దే తన ధ్వేయం అని తెలియజేసారు. బాపట్ల నివాసిగా అమలాపురం కమీషనర్ గా నిర్మల్ కుమార్ నియామకం ఎంతో సంతోషదాయాకమని బాపట్ల పుర ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకి కృషి చేయాలి : మాజీ మంత్రి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 16**

చిలకలూరిపేట: పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టత కి కృషి చెయ్యాలని మాజీ మంత్రి విడదల రజిని సూచించారు.ఈ రోజు చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడుగా షేక్ దరియవలి,రూరల్ మండలం అధ్యక్షుడుగా దేవినేని శంకర్ రావు,నాదెండ్ల మండలం అధ్యక్షుడుగా మంగు ఏడుకొండలు,యడ్లపాడు మండలం అధ్యక్షుడుగా వడేపల్లి నరసింహా రావు+రాజుణనియమితుపైన సందర్బంగా ఈరోజు మాజీ మంత్రి విడదల రజిని ని వారి నివాసంలో కలసి వారువివిధహోదాల్లోనియమించినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు మరియు జగనన్న హయంలో మనం ప్రజలకి చేసిన మేలు,ప్రజల పట్ల మనం చూపిన ప్రేమ నేడు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం లో కరువయ్యాయని,మనం చేసిన మంచి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రతి పేదవాడికి మనం చేసిన సంక్షేమం, చేసిన అభివృధి ఎప్పటికీ మర్చిపోరు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు అని తెలిపారు.రాబోయే రోజుల్లో అందరం కష్టపడి పని చేసి జగన్ మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి చెయ్యడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మనమిత్ర-వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.!








**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం: జూన్,16:**

పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, ఇతర సేవల కోసం మనమిత్ర-వాట్సాప్ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కోరారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుకు సంబంధించిన అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ సేవలను అరచేతిలోనే పొందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర-వాట్సాప్ సేవలను పరిశ్రమల రంగానికి సైతం విస్తరించారన్నారు. పరిశ్రమలకు సంబంధించిన సేవలను పొందేందుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని, 13 రకాల సేవలను మనమిత్ర-వాట్సాప్ ద్వారా పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సముద్ర నాచు పెంపకానికి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మత్స్యకార మహిళలను సమకూర్చాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పారిశ్రామికవేత్త కనకదుర్గ కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా వ్యర్థ కాటన్ దుస్తులతో పర్యావరణహిత సంచులు, పరీక్ష ప్యాడ్లు, సెల్ఫోన్ స్టాండ్లు తదితర వస్తువులను తయారు చేస్తున్నామని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఆమె కలెక్టర్ను కోరగా, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారికి ఆయన సూచించారు. పోతేపల్లి జ్యువెలరీ పార్కులో తాగునీటి వసతి, అదేవిధంగా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ను కోరగా, పైప్ లైన్ ఏర్పాటు చేసి తక్షణమే నీటి వసతి కల్పనకు కృషి చేయాలని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా డ్రైనేజీ సౌకర్యానికి సంబంధించి స్థలాన్వేషణ కోసం రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో ఉమ్మడి తనిఖీ చేపట్టాలని మచిలీపట్నం ఆర్డిఓకు సూచించారు. గుడివాడలోని ఆటోనగర్ లో చెల్లింపు పద్ధతిలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్వేషణ చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, డిపిఓ జే అరుణ, మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి గోపాలకృష్ణ తదితర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు రవీంద్రను విమర్శించే స్థాయి నీది కాదు

**వైసీపీ నేత పేర్ని కిట్టుపై టీడీపీ నేతల ఫైర్..**

**మంత్రి కొల్లు రవీంద్రపై కిట్టు చేసిన వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నేతలు**

**టీడీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం**

**కిట్టుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన టీడీపీ నేతలు, తెలుగు మహిళలు**

**బందరు పోర్టు సాధకుడు కొల్లు రవీంద్ర -కొల్లు రవీంద్ర ఉద్యమం చేసినప్పుడు నీ వయసు ఎంత..?**

**ఇప్పుడు వయసుకు మించి మాటలు, విమర్శలు చేయడం తగదు**

**మీ నాన్న గత చరిత్రను ముందు తెలుసుకో**

**స్వార్థ రాజకీయాల కోసం పోర్టును తాకట్టు పెట్టిన వ్యక్తి మీ నాన్న**

**ఆమరణ దీక్ష ద్వారా గోగులేరు పోర్టును తిరిగి తీసుకొచ్చిన ఉద్యమవీరుడు మా కొల్లు రవీంద్ర**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,16**

మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను విమర్శించే స్థాయి వైసీపీ నేత పేర్ని కిట్టుకు లేదని నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర, రూరల్ కమిటీ నాయకులు, తెలుగు మహిళా విభాగం నాయకురాళ్లు వేర్వేరుగా పాత్రికేయుల సమావేశం నిర్వహించి మంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మచిలీపట్నంలో ఏదైన అభివృద్ధి జరిగిందా..? అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్న విషయాన్ని పేర్ని కిట్టు, అతని తండ్రి పేర్ని నాని తెలుసుకుంటే బాగుంటుందన్నారు. పదవులను అడ్డం పెట్టుకుని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నది మీ తండ్రి పేర్ని నాని కాదా..? అని ప్రశ్నించారు. బందరు పోర్టు గురించి మాట్లాడే కనీస అర్హత పేర్ని కుటుంబానికి లేదన్నారు. ముడుపులకు కక్కుర్తి పడి నాడు పోర్టును గోగులేరుకు అమ్మింది మీ తండ్రే కాదా..? అని ప్రశ్నించారు. నాడు కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు నేతృత్వంలో పోర్టు సాధన సమితిని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన విషయాన్ని మరచిపోయారా..? అని ప్రశ్నించారు. పోర్టు కోసం తన ప్రాణాన్ని కూడా త్యాగం చేసేందుకు సిద్ధపడిన వ్యక్తి కొల్లు రవీంద్ర అన్నారు. నాడు కొల్లు రవీంద్ర చేసిన ఆమరణ దీక్షకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దిగి వచ్చి బందరు పోర్టుకు స్థానికంగా శంకుస్థాపన చేశారన్నారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం విప్ పదవి కోసం పోర్టును మరోసారి మరుగున పెట్టిన వ్యక్తి పేర్ని నాని అని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన కొల్లు రవీంద్ర పోర్టు కోసం భూసేకరణ చేపట్టారన్నారు. ఆ సమయంలోనూ పోర్టు భూసేకరణను అడ్డుకునేందుకు పేర్ని నాని రైతుల్లో లేనిపోని అలజడులు సృష్టించారన్నారు. రైతుల్లో నెలకొన్న అపోహలను నివృత్తి చేసి ముడా సంస్థ ద్వారా భూములు సేకరించి పోర్టు పనులకు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా శంకుస్థాపన చేయించారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ రివర్స్ టెండర్ ద్వారా పోర్టు కథను మళ్లీ మొదటికి తెచ్చారన్నారు. కమిషన్ల కోసం నవయుగను తప్పించి మేఘా వారితో నామ్ కే వాస్తే చందాన ఎన్నికల ముందు పనులు ప్రారంభించి చేతులు దులుపుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి కొల్లు రవీంద్ర మేఘా సంస్థతోనే పనులను వేగవంతం చేయించారన్నారు. కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ పేర్ని నాని అని విమర్శించారు. చేయని నేరానికి నాడు కొల్లు రవీంద్రను హత్య కేసులో ఎ1గా చేర్చేందుకు పేర్ని నాని రెండు రోజులు ఎస్పీ ఆఫీస్ లో కూర్చుని మంతనాలు చేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. పేర్ని నాని కుమారుడు కిట్టు వాస్తవాలు తెలుసుకోకుండా వయసుకు మించిన విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే దుర్గా ప్రసాద్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ కుమార్, నగర మాజీ కార్యదర్శి పిప్పళ్ల వెంకన్న, బందరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు, తెలుగు మహిళలు లంకిశెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, కరెడ్ల సుశీల, హైమావతి, వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే



**చీరాల, పెన్ పవర్, జూన్ 16**

చీరాల క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సోమవారం వెటర్నరీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువులకు సంబంధించి వైద్య సేవలలో ఎలాంటి లోపాలు రాకూడదని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ రైతులకు అందుబాటులో ఉండి చిత్తశుద్ధితో పనిచేసే నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# మోదుకూరులో మురుగు కంపు వివక్షలో దళిత వాడలు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 16**

చుండూరు మండలం మోదుకూరు గ్రామం ఎస్.సి. కాలనీ మాలపల్లెలో దళిత సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు కలవరపెడుతున్నాయి. గత ప్రభుత్వంలో ఎస్.సి. కాలనీ మాలపల్లెలో డ్రైనేజీ పనులు, సిసి రోడ్ల కొరకు కేటాయించిన నిధుల దుర్వినియోగంపై తక్షణ దర్యాప్తు చేపట్టాలని అంబేద్కర్ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతలగా ఉన్న రోడ్లలో వర్షపు నీరు చేరి మురికి కంపు కొడుతూ దోమలకు అవాసాలుగా మారాయని తద్వారా పసిపిల్లలు రోగాల భారిన పడి ఆసుపత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమస్య పై పంచాయతీ, మండల స్థాయి అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్య తీసుకోకపోవడం జవాబుదారీతనం లేకపోవడం, నిధుల దుర్వినియోగంలో సంభావ్య భాగస్వాములను సూచిస్తుందని గ్రామస్థులు తెలిపారు. నిధుల దుర్వినియోగం వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసేందుకు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారుల సమగ్ర దర్యాప్తు అవసరమని గ్రామస్థులు ధ్వజమెత్తారు.

# నూతన ఎస్సై జనార్దన్ ను కలిసిన తెలుగుదేశం నాయకులు




**వేటపాలెం,పెన్ పవర్,జూన్ 16**

వేటపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్ ను పందిళ్ళపల్లి టీడీపీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బసవేశ్వరరావు,శివయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ జగన్ టూర్...ఏం జరగబోతోంది ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ వారం రోజుల వ్యవధిలోనే మరోసారి పర్యటనకు వస్తున్నారు. ఆయన ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలిలో పర్యటించారు. అయితే ఆ టూర్ లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మహిళలు, పోలీసుల మీద రాళ్ళు రువ్వారని వైసీపీ నేతల మీద కేసులు పెట్టారు. ఇక దాని మీద సీఎం చంద్రబాబు అయితే జగన్ మీద ఒక స్థాయిలో ఫైర్ అయ్యారు. జగన్ పర్యటనలకు అనుమతి ఇస్తూంటే అలజడులకు వైసీపీ సిద్ధమవుతోందని మండిపడ్డారు. ఈ విషయం ఇలా ఉండగానే జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనకు వస్తున్నారు. పోలీసుల వేధింపుల వల్ల వైసీపీ నాయకుడు నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ సిద్ధమయ్యారు. అయితే ఈసారి జగన్ పర్యటనకు పోలీసులు ఆంక్షలు బాగా పెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. జగన్ పర్యటనలో ఎన్ని వాహనాలు ఉంటాయి, ఎంత మంది జనాలు పాల్గొంటారు అన్న దాని మీద పోలీసులు వాకబు కోసం వైసీపీ నేతలకు నోటీసులు జారీ చేశారు.జగన్ టూర్ లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అనుమానం ఉంటే ఆ పర్యటనను ఏ సమయంలోనైనా రద్దు చేయగలమని పోలీసులు ఆ నోటీసులో పేర్కొన్నారు. అంతే కాదు జగన్ పర్యటన షెడ్యూల్ ను ఏ పరిస్థితుల్లో అయినా సవరించే అవకాశం అధికారం తమకు ఉందని పోలీసులు పేర్కొన్నట్లుగా వైసీపీ నేతలు చెబుతున్నారు.దీని మీద వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు. తమ నాయకుడి పర్యటనలకు వస్తున్న ఆదరణ చూసి ఈ విధంగా షరతులు పెడుతున్నారు అని అంటున్నారు. ఇక గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు అయితే చంద్రబాబు ప్రభుత్వం మీద ఫైర్ అయ్యారు.పోలీసుల ద్వారా జగన్ పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారు అని ఆయన విమర్శించారు. తమ పార్టీ నేత చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించవద్దా అని ఆయన ప్రశ్నించారు. జగన్ పర్యటనలో హింస సృష్టించేందుకు టీడీపీ వారు చూస్తున్నారు అని ఆయన ఆరోపించారు. జనాలను వారే పెట్టించి కోడి గుడ్లు జగన్ మీద వేయిస్తారు అని సంచలన ఆరోపణలు చేశారు.ఈ తరహా బెదిరింపులకు తాము భయపడేది లేదని ఆయన స్పష్టం చేస్తున్నారు. తమ అధినేత పర్యటన విజయవంతం చేస్తామని అంటున్నారు. అయితే జగన్ పొదిలి టూర్ లో చోటు చేసుకున్న ఘర్షణలు పెద్ద ఎత్తున చర్చకు ఆస్కారం ఇచ్చాయి. ఎవరు ఎవరిని రెచ్చగొట్టారో తెలియదు కానీ ఘర్షణ అయితే జరిగింది. మరి ఇపుడు కూడా అలాంటి సన్నివేశాలు రిపీట్ అవుతాయా లేక అవకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారా అన్న డిస్కషన్ సాగుతోంది. మరో వైపు చూస్తే జనాల ముసుగులో టీడీపీ వారే అలజడులు సృష్టిస్తారు అని వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. తమ పార్టీకి ప్రజాస్వామ్యంగా ఉన్న హక్కులను వాడుకుంటూ పర్యటనలు చేసుకోకూడదా అని ప్రశ్నిస్తున్నారు. జగన్ పర్యటనలకు ఆటంకాలు సృష్టిస్తూ అసలు ఆయన బయటకు రాకుండా చూసేందుకే ఇలాంటివి చేస్తున్నారని షరతులు పెడుతున్నారని మండిపడుతున్నారు. ఇవన్నీ సరే కానీ ఈ నెల 18న జగన్ రెంటపాళ్ళ పర్యటన ఎలా సాగుతుంది అన్నదే ఇపుడు అందరిలో ఆసక్తిగా మారింది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఇదే అసలు రహస్యం... ఇరాన్ పై సడన్ గా యుద్ధం ఎందుకో తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓవైపు అమెరికాతో ఇరాన్ కు అణు చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు ఆదివారం (జూన్ 15)న ఆరో విడత చర్చలు జరగాల్సి ఉంది. ఈ సమయంలో ఈ చర్చలపై ఒక క్లారిటీ రావొచ్చనే ప్రచారమూ జరుగుతోంది. ఈ సమయంలో గురువారం రాత్రి (జూన్ 12)న ఇరాన్ లోని అణుస్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం ఒక్కసారిగా విరుచుకుపడింది. ఇరాన్ పై క్షిపణుల వర్షం కురిపించింది.

ఈ క్రమంలో టెహ్రాన్ లోని ఇరాన్ న్యూక్లియర్ వెపన్స్ ప్రాజెక్ట్ పైనా ఇరాన్ కు చెందిన మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ హెడ్ క్వార్టర్స్ పైనా మిస్సైళ్లతో విరుచుకుపడింది. అయితే.. ఓ వైపు అమెరికాతో ఇదే అణ్వాయుధాలపై చర్చలు జరుగుతున్న వేళ.. ఇజ్రాయెల్ సడన్ గా ఈ రేంజ్ లో ఎందుకు ఇరాన్ పై విరుచుకుపడింది? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అయితే.. తాజాగా దానికి సమాధానం వచ్చేసింది.అవును... అమెరికాతో అణు చర్చలు జరుగుతున్న వేళ ఇరాన్ పై ఇజ్రాయెల్ విరుచుకుపడటానికి గల కారణం తెలిసింది. అందుకు గల కారణం.. ఇరాన్ న్యూక్లియర్ బాంబులకు సంబంధించిన డిజైన్ ప్రాసెస్ కు సంబంధించి అత్యంత కీలక ప్రయోగం చేసిందనే గోల్డెన్ ఇన్ఫర్మేషన్.. టెల్ అవీవ్ కు అందిందంట. దీంతో.. టెహ్రాన్ తలచుకుంటే కొన్ని వారాల్లోనే అణుబాంబులను రూపొందించగలదని ఇజ్రాయెల్ ఓ నిర్ధారణకు వచ్చిందంట.ఇదే సమయంలో... ఆయుధ శ్రేణి యురేనియం నుంచి ఓ పేలుడు పరికరాన్ని తయారుచేసేందుకు పలు వర్కింగ్ గ్రూప్ లను ఇరాన్ ఏర్పాటుచేసిందని సమాచారం అందిందంట! దీంతో.. ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా తమ అస్తిత్వానికి ముప్పు వాటిల్లుతుందని గ్రహించిన ఇజ్రాయెల్... మరో ఆలోచన లేకుండా ఇరాన్ లోని అణు స్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడిందని "టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్" కథనంలో పేర్కొంది.దీనికి తోడు పౌర అవసరాలకు మించి యురేనియంను ఇరాన్ శుద్ధి చేస్తూనే ఉందట. ఇదే సమయంలో.. అటామిక్ ఎనర్జీ సంస్థ గత నెలలో ఇచ్చిన నివేదిక ప్రకారం.. ప్రస్తుతం ఇరాన్ వద్ద ఉన్న యురేనియం మరింత శుద్ధి చేస్తే 9 అణుబాంబుల తయారీకి సరిపోతుందని పేర్కొంది. దీంతో.. ఇజ్రాయెల్ తన తొలిదాడిలోనే అనుభవజ్ఞులైన సుమారు ఆరుగురు ఇరాన్ అణు శాస్త్రవేత్తలను అంతం చేసింది.దీనికి అవసరమైన ఆయుధాలను ఇజ్రాయెల్ కోవర్టు బలగాలు ట్రక్కులు, కంటైనర్లు, సూట్ కేసుల్లో ఇరాన్ లోకి చేర్చారట. అనంతరం.. వీటిని ఇజ్రాయెల్ గూఢచార వ్యవస్థ మొస్సాద్ ఏజెంట్లు సమీకరించి.. అవసరమైన బలగాలకు చేర్చాయి. దీంతో.. గురువరం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్ శ్రేణులు ఇరాన్ పై దాడులు చేశాయి. ఇవి ప్రధానంగా ఇరాన్ అణుశాస్త్రవేత్తలు, ఇరాన్ టాప్ మిలటరీ జనరల్ ను లక్ష్యంగా చేసుకున్నాయి.వాస్తవానికి ఎలాంటి యుద్ధ సంకేతాలు వీరికి వచ్చినా వీరంతా.. దాడులను తట్టుకునే షెల్టర్స్ లోనే నివాసం ఉండేవారు. అయితే.. ఓ పక్క అమెరికాతో తమకు అణు చర్చలు జరుగుతున్నందు వల్ల ఇజ్రాయెల్ దాడులు చేసే అవకాశం లేదని వీరంతా భావించారంట. దీంతో... వీరంతా ప్రైవేట్ హౌసెస్ లో బస చేశారు. ఆ విషయం తెలుసుకున్న ఇజ్రాయెల్.. వారు నివాసమున్న అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్ పై నేరుగా దాడి చేశాయి.

# ఏఐ సాయంతో అంధులకు చూపు ఇచ్చిన యూపీ యువకుడు.. ప్రపంచం ఫిదా!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ విస్తృతంగా విస్తరిస్తోంది. వైద్యశాఖ నుంచి విద్యారంగం వరకు ఎన్నో సేవలలో ఏఐ కీలకపాత్ర పోషిస్తోంది. అయితే ఉత్తరప్రదేశ్‌కు చెందిన మునీర్ ఖాన్ అనే యువకుడు ఏఐ సాయంతో మానవ సేవలో ఓ గొప్ప చరిత్ర సృష్టించాడు.

**'విజన్ ప్రో' స్మార్ట్ గ్లాసెస్ ఆవిష్కరణ**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లఖింపుర్ ఖేరీ అనే చిన్న గ్రామానికి చెందిన మునీర్ ఖాన్, ఏఐ టెక్నాలజీని పూర్తిగా నేర్చుకుని, అంధుల కోసం ప్రత్యేకంగా 'విజన్ ప్రో' అనే స్మార్ట్ గ్లాసెస్‌ను అభివృద్ధి చేశాడు. ఈ గ్లాసెస్ సాయంతో అంధులు కేవలం పరిసరాలను మాత్రమే గుర్తించగలరు కాకుండా, పుస్తకాల్లో ఉన్న సమాచారం కూడా టెక్స్ట్ టు స్పీచ్ సాంకేతికత ద్వారా వినగలుగుతున్నారు.

**ఆబ్జెక్ట్ రికగ్నిషన్ టెక్నాలజీతో నూతన ఆశలు**

ఈ గ్లాసెస్‌లో ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆబ్జెక్ట్ రికగ్నిషన్ టెక్నాలజీ అమర్చారు. ఇది ముందు ఉన్న వస్తువులను గుర్తించి, దాని వివరాలను వినిపించగలదు. అంతేకాక ట్రాఫిక్ లైట్స్‌ను చదవడం, వాయిస్ కంట్రోల్‌తో పనులను నిర్వహించడం వంటి ఫీచర్లు ఈ గ్లాసెస్‌లో ఉన్నాయి. దాంతో అంధులు స్వేచ్ఛగా బయటకి వెళ్లి, రహదారి దాటి, పుస్తకాలు చదవడం వంటి పనులు సులభంగా చేయగలుగుతున్నారు.

**విద్యా నేపథ్యం - అంతర్జాతీయ గుర్తింపు**

ఈ ప్రాజెక్టుకు 'విజన్ ప్రో' అనే పేరుపెట్టిన మునీర్ ఖాన్, తన




విద్యాభ్యాసాన్ని నైనిటాల్‌లోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్‌లో పూర్తి చేశాడు. అనంతరం దేశంలోని వివిధ ఐఐటీల్లో ఏఐపై షార్ట్ టర్మ్ కోర్సులు చేశాడు. అలాగే అనేక వర్క్‌షాప్‌లకు హాజరై టెక్నాలజీలో దిట్టగా మారాడు.

ఆయన కృషికి గుర్తింపు లభించి న్యూయార్క్‌లోని ప్రముఖ సంస్థ 'హ్యూమానిటీ ఫౌండేషన్' నుంచి ప్రతిష్టాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. మునీర్ చేసిన ఈ ఆవిష్కరణ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. "ఈ గ్లాసెస్ అంధుల జీవితాన్ని

పూర్తిగా మార్చివేస్తుంది. వారు ఇక పరాధీనులు కారు. స్వతంత్రంగా బతకగలుగుతారు" అని మునీర్ ఖాన్ గర్వంగా చెబుతున్నాడు.

మునీర్ ఖాన్ ఈ విజయంతో నిరూపించాడు ఏఐ సాంకేతికతను మంచి పనులకు ఉపయోగిస్తే, అది లక్షల మందికి వెలుగు నింపగలదని! ఇప్పుడు అందరూ అతడిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# భయంతో చావుల అంచుల వరకూ.. భారతీయ విద్యార్థుల కోసం కేంద్రం సంచలన నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులతో టెహ్రాన్, ఇతర ప్రాంతాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. శబ్దాలు, పేలుళ్ల మధ్య కాలం గడుపుతూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉన్నామని భారతీయులు చెబుతున్నారు.ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు 10,000 మంది భారతీయులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఉపాధి కోసం వెళ్లిన కార్మికులు ఉన్నారు. అక్కడి పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఈ భారతీయులను స్వదేశానికి తరలించే ప్రత్యేక ఆపరేషన్‌ను సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి త్వరలో పేరును ఖరారు చేయనున్నారు. అయితే గగనతల ప్రయాణంపై పరిమితులు ఉన్న నేపథ్యంలో భూసరిహద్దుల మీదుగా తరలించే అవకాశాలు ఉన్నట్టు ఇరాన్ విదేశాంగ శాఖ తెలిపింది.ఇరాన్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ మాట్లాడుతూ "విమాన దాడుల శబ్దాలతో నిద్ర మానేశాం. రోజూ పేలుడు శబ్దాల మధ్య గడుపుతున్నాం. కాలేజీ బేస్‌మెంట్‌లో కాలం తీయాల్సి వస్తోంది. టెహ్రాన్‌లోని మా యూనివర్శిటీలో దాదాపు 350





మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. మనం ఎప్పుడు స్వదేశానికి వెళ్లగలమో అనిపిస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ పరిస్థితిపై భారత విదేశాంగ శాఖద స్పందించింది. టెహ్రాన్‌లోని భారత ఎంబసీ నిరంతరం పరిస్థితిని గమనిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపింది. ఇప్పటికే కొంతమంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని పేర్కొంది. మిగిలినవారి కోసం కూడా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది

.భారతీయులంతా సురక్షితంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యత్నాలు చేస్తుండటం కొంత భరోసానిస్తుండగా, అక్కడి భారతీయులు త్వరితగతిన తాము స్వదేశానికి చేరాలన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

# కేటీఆర్ అరెస్ట్ మీద స్పందించిన ఎమ్మెల్సీ కవిత!



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై జరుగుతున్న ఏసీబీ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజకీయ ప్రతీకార చర్యగా ఆమె అభివర్ణించారు. ప్రజల దృష్టిని ప్రధాన సమస్యల నుండి మరల్చడానికే ఇలాంటి విచారణలు ప్రారంభించారని ఆమె ఆరోపించారు.కవిత మాట్లాడుతూ.. "ప్రతి పార్టీకి లోపాలు ఉంటాయి. వాటిని అధినేతకు తెలియజెప్పడం సహజం. కానీ దాన్నే పెద్ద దోషంగా చిత్రీకరించడం తగదు. మా పార్టీలో లోపాలుంటే వాటిని సరిదిద్దుకునే శక్తి మాలో ఉంది. కానీ మాపై ఎవరు దాడి చేస్తే చూస్తూ ఊరుకోం. రాజకీయంగా ఎదురుదెబ్బ తీయడానికి కాంగ్రెస్ సర్కారు విచారణల పేరుతో వేధింపులు చేస్తోంది" అని వ్యాఖ్యానించారు.

**కేటీఆర్, బీఆర్ఎస్ పై కవిత మనసు మారిందా?**

కేసీఆర్ కు ఇటీవల అసంతృప్తి లేఖ రాసి బీఆర్ఎస్ లో కలకలం రేపింది కవిత. ఇందులో కేటీఆర్ తోపాటు కొంతమందిపై విమర్శలు చేసింది. బీఆర్ఎస్ లో దెయ్యాలు ఉన్నాయని ఆరోపించింది. ఇప్పుడు పాత పగలన్నీ మాని కేటీఆర్ కు మద్దతుగా మాట్లాడడంతో ఇక కవిత అసమ్మతి, అసంతృప్తి ముగిసినట్టేనని తెలుస్తోంది.

**కాంగ్రెస్ హామీలపై కవిత విమర్శలు**

ఇక కాంగ్రెస్ హామీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు రైతులకు, మహిళలకు, వృద్ధులకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్కటీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. "రైతు భరోసా పేరుతో ఇప్పటివరకు 60 శాతం రైతులకే మద్దతిచ్చారు. మిగిలిన 40 శాతం రైతులు ఎప్పుడు నిధులు పొందబోతున్నారో చెప్పాలి. మహిళలకు వాగ్దానం చేసిన రూ.2500 ఇవ్వలేదు. వృద్ధులకు పింఛన్లు పెంచలేదు. ఇలా అన్ని హామీలను విస్మరించి, మోసం చేసి ప్రజలను కంగారు పెడుతున్నారు" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"ఎంత వేధింపులకు పాల్పడ్డా భయపడేది లేదు"**

కవిత తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. "మా పార్టీ అధినేత కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ పేరుతో విచారించారు. ఇప్పుడు కేటీఆర్‌ను ఏసీబీ విచారిస్తోంది. ఇది స్పష్టమైన రాజకీయ పగ. మా నాయకులను, కార్యకర్తలను ఇళ్ల నుంచి రాకుండా అడ్డుకోవడం దారుణం. తెలంగాణ భవన్ తాళం వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. మేము ఈ దాడులను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం. ఎవరు ఎంత వేధింపులకు పాల్పడ్డా భయపడేది లేదు. మేము లోపాలను సరిదిద్దుకుంటాం. కానీ దాడులకు మాత్రం సమాధానం చెబుతాం" అని ఆమె స్పష్టం చేశారు.

ఈ పరిణామాలతో తెలంగాణ రాజకీయాల్లో ఉద్రిక్తత మళ్లీ పెరిగింది. బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ విచారణలు, రాజకీయ విమర్శలు ఎలాంటి మలుపులు తీసుకుంటాయో వేచి చూడాలి.

# టెల్ అవీవ్ కు కొత్త బలం... ఇజ్రాయెల్ టు ఇరాన్ వయా సిరియా!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా బాంబుల మోతతో దద్దరిల్లిపోతోంది. ఎవరికి వారు ఏమాత్రం తగ్గకుండా దాడులకు తెగబడుతున్నారు. ఈ క్రమంలో ఏ లక్ష్యంతో అయితే యుద్ధం ప్రారంభించిందో.. ఇజ్రాయెల్ ఆ పని దాదాపు పూర్తి చేసిందని అంటున్నారు. ఇందులో భాగంగా.. ఇరాన్లోని అణు స్థావరాలతో పాటు అణు శాస్త్రవేత్తలను మట్టుబెట్టింది.ఈ సందర్భంగా స్పందించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్).. ఇరాన్ వ్యాప్తంగా సుమారు 250 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ప్రకటించింది. ఇదే సమయంలో.. వాషింగ్టన్ కు చెందిన ఓ మానవ హక్కుల సంస్థ స్పందిస్తు... ఇప్పటివరకూ జరిగిన దాడుల్లో 406 మంది ఇరాన్ పౌరులు మృతి చెందారని, 654 మందికిపైగా గాయాలపాలయ్యారని పేర్కొంది.ప్రధానంగా... ఇరాన్ ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. చమురు, సహజ వాయు క్షేత్రాలపైనే గురిపెట్టింది. ఈ క్రమంలో.. ప్రపంచంలోనే అతి పెద్ద చమురు క్షేత్రమైన 'సౌత్ పార్స్' పైనా దాడి జరిగింది. ఈ నేపథ్యంలో.. ఇరాన్ కు మరింత కష్టాలు తెచ్చే ఓ బ్యాడ్ న్యూస్ తెరపైకి వచ్చింది. ఇజ్రాయెల్ కు బలం పెరుగుతోంది!అవును... ఇప్పటికే టెహ్రాన్ పై టెల్ అవీవ్ నిప్పుల వర్షం కురిపిస్తోన్న వేళ ఇరాన్ కు ఓ బ్యాడ్ న్యూస్ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. ఇరాన్ దాడుల నుంచి ఇజ్రాయెల్ ను రక్షించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో.. ఇప్పటికే పశ్చిమాసియాలో మోహరించి ఉన్న అమెరికా యుద్ధ నౌకల నుంచి ఆ దేశ ఆయుధ రక్షణ వ్యవస్థలు చురుగ్గా పనిచేస్తూ.. ఇరాన్ క్షిపణులను పేల్చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా... యుఎస్ యుద్ధనౌకల్లో ఆర్లీ బర్క్-క్లాస్ డిస్ట్రాయర్లు.. ఇజ్రాయెల్ కు దగ్గరగా, మధ్యధరా సముద్రంలో మోహరించాయి. ఈ నౌకలు ఎస్ఎం-3 వంటి అధునాతన క్షిపణులను కలిగి ఉంటాయి. ఇవి సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు. వాస్తవానికి ఈ విషయాన్ని ఇరాన్ మొదట నుంచీ ఆరోపిస్తుంది. అయితే.. తాజాగా వాటికి సంబంధించిన సాక్ష్యాలు తెరపైకి వచ్చాయి!ఇలా డిఫెన్స్ విషయంలో ఇజ్రాయెల్ కు అమెరికా సహకరి స్తుండగా.. ఎఫెన్స్ విషయంలో సిరియా సహకరిస్తుందని అంటున్నారు. ఇందులో భాగంగా... ఇజ్రాయెల్ కు మద్దతుగా రంగంలోకి దిగిన సిరియా.. ఇరాన్ కు వ్యతిరేకంగా దాడులకు ప్లాన్ చేస్తోందట. దీంతో.. ఇప్పుడు ఇజ్రాయెల్ జెట్ ఫైటర్లు సిరియా మీదుగానే ఇరాన్ ను టార్గెట్ చేస్తున్నాయని చెబుతున్నారు.

## అలా చేస్తే దిగ్గజాలకు అన్యాయం జరిగినట్టే: పటౌడీ ట్రోఫీ పేరు మార్చడంపై గవాస్కర్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20) లీడ్స్ వేదికగా ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఛాంపియన్ షిప్ 2025-27 సైకిల్ లో ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఒక్క రూట్ తప్పితే ఇరు జట్లలో దాదాపు మొత్తం యంగ్ ప్లేయర్లతోనే నిండిపోయింది. దీంతో ఈ సారి ఈ సిరీస్ కు కొత్త కల రానుంది. ఇండియా, ఇంగ్లండ్ మధ్య జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ ట్రోఫీకి పేరును కూడా మార్చనున్నారు. పటౌడీ ట్రోఫీ పేరు తొలగిస్తూ సచిన్ టెండూల్కర్%-%జేమ్స్ అండర్సన్ పేరు మీద నిర్వహించడం ఖారారైంది. దివంగత పటౌడీ పేరు మార్చడంపై భారత దిగ్గజ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పటౌడీ ట్రోఫీ పేరు మార్చవద్దని భారత క్రికెట్ దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ భావిస్తున్నాడట. ఈ మేరకు సచిన్ బీసీసీఐ, ఈసీబీతో మాట్లాడి రిక్వెస్ట్ చేసినట్టు సమాచారం. సచిన్ తో పాటు తాజాగా టీమిండియా దిగ్గజ ఓపెనర్ సునీల్ గవాస్కర్ సైతం పటౌడీ పేరుతో ఉన్న ట్రోఫీని మార్చడానికి వీలు లేదని భావిస్తున్నాడు. మన్సూర్ అలీ ఖాన్ పటౌడి పేరు మీద పెట్టబడిన ఈ ట్రోఫీని రీబ్రాండ్ చేయాలనే నిర్ణయం భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌కు నచ్చలేదు. దీనిపై మాట్లాడుతూ, ట్రోఫీని రీబ్రాండ్ చేయడం దివంగత మున్సూర్ అలీ ఖాన్ పటౌడికి అన్యాయం చేసినట్టే అని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. భారత క్రికెట్‌కు ఆయన చేసిన కృషిని మర్చిపోకూడదని సూచించారు. గవాస్కర్ మాట్లాడుతూ.. "ఇంగ్లాండ్, భారత్ మధ్య ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్ విజేతలకు ఇచ్చే పటౌడీ ట్రోఫీని ఈసీబీ రద్దు చేయబోతోందనే వార్తలు నిజంగా కలవరపెడుతున్నాయి. వ్యక్తిగత ఆటగాళ్ల రిటైర్మెంట్ తర్వాత వారి పేరుతో ట్రోఫీ పెట్టడం గురించి వినడం ఇదే మొదటిసారి. అయితే ఈ నిర్ణయం పూర్తిగా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుదే. బీసీసీఐకి కూడా ఈసీబీ సమాచారం ఇచ్చి ఉండవచ్చు. పేరు మారిస్తే ఇంగ్లాండ్, ఇండియా క్రికెట్‌కు పటౌడీలు చేసిన కృషికి గుర్తింపు లేనట్టే. భవిష్యత్తులో ట్రోఫీ రీబ్రాండింగ్ జరిగే సందర్భాలు లేవని ఆశిస్తున్నా". అని గవాస్కర్ చెప్పుకొచ్చారు.

ఇంగ్లండ్ గడ్డపై భారత్%-%ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ను 2007 నుంచి మన్సూర్ అలీఖాన్ (ఎంఏకే) పటౌడీ ట్రోఫీ పేరిట నిర్వహించడం జరుగుతోంది. ఇంగ్లండ్-భారత్ మధ్య టెస్టు మ్యాచ్ జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని 2007లో ఈ ట్రోఫీని ఆరంభించారు. ఎంఏకే పటౌడీ 1961 నుంచి 1975 మధ్యకాలంలో భారత జట్టు తరఫున 46 టెస్టులు ఆడారు. 34.91 సగటుతో 2793 పరుగులు చేశాడు. వీటిలో ఆరు సెంచరీలు.. 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతను ఆడిన 46 టెస్టుల్లో 40 టెస్టులు ఇండియా కెప్టెన్ గా చేసాడు. 1967లో న్యూజిలాండ్‌పై భారతదేశం తొలి విదేశీ టెస్ట్ విజయాన్ని సాధించింది. పటౌడీ మొత్తం 310 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు.

## టెంబా అంటే అర్థం ఇదే.. అమ్మమ్మ పెట్టిన పేరుకు న్యాయం చేసిన బవుమా



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ప్రస్తుత క్రికెటర్ లో మోస్ట్ ట్రెండింగ్ లో ఉన్నాడు. ఈ సఫారీ కెప్టెన్ మీద సినిమా తీయాలే గానీ బవుమా మీద బయోపిక్ వస్తే బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం. బవుమా క్రికెట్ కెరీర్ లోనే కాదు జీవితంలో లెక్కలేనన్ని ఎత్తు పల్లాలున్నాయి. అవమానాలు, విమర్శలు, ట్రోలింగ్స్, చిన్న చూపు చూడడం, తక్కువగా చేసి మాట్లాడడం, ఎత్తును కామెంట్ చేయడం, కలర్ పై జోక్ లు వేసుకోవడం లాంటి ఎన్నో బాధాకర సంఘటనలు బవుమా జీవితంలో ఎన్నో ఉన్నాయి. వాటన్నిటికీ సమాధానమిస్తూ తనపై వస్తున్న విమర్శలకు చెక్ పెట్టాడు. తాను అసామాన్యుడు అని నిరూపించాడు. సౌతాఫ్రికా క్రికెట్ లో ఐసీసీ ట్రోఫీ ఒక కల. 1998లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చినప్పటికీ వరల్డ్ టైటిల్ ఒక్కటి కూడా కొట్టలేకపోయింది. దిగ్గజ క్రికెటర్లు ఎంత ప్రయత్నించినా సౌతాఫ్రికాపై వరల్డ్ టైటిల్ అందని కలగానే మిగిలిపోయింది. అయితే బవుమా రాకతో సౌతాఫ్రికా జట్టు చాలా కొత్తగా కనిపిస్తుంది. ప్రతి ఒక్కరిలో జట్టు కోసం ఏదైనా చేయాలనే కసి కనిపించింది. టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్ కు వెళ్లినా అదృష్టవశాత్తు వెళ్లారని.. ఆస్ట్రేలియాపై చిత్తవడం గ్యారంటీ అనుకున్నారు. ఈ దశలో సౌతాఫ్రికా ఆశలను బవుమా నెరవేర్చగలడా అనే ప్రశ్నలకు చెక్ పెట్టి సఫారీలకు టెస్ట్ ఛాంపియన్స్ షిప్ టైటిల్ అందించాడు. సౌతాఫ్రికా దేశం తనపై పెట్టుకున్న ఆశలను బవుమా తీర్చాడు. 27 ఏళ్ళ తర్వాత తమ దేశానికి ఐసీసీ టైటిల్ అందించాడు. అయితే టెంబా అనే పేరుకు ఆశ అర్థం అని బవుమా చెప్పాడు. చిన్న వయసులో తన అమ్మమ్మ తనకు ఎందుకు టెంబా పేరు పెట్టిందో వివరించాడు. బవుమా మాట్లాడుతూ.. మా అమ్మమ్మ నాకు టెంబా అని పేరు పెట్టింది. ఈ పేరుకు అర్థం ఆశ. జాతి, దేశం నాపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని ఆ పేరు పెట్టారు. ఇంతకన్నా ఉత్తమమైన పేరు ఉంటుందా". అని బవుమా తెలిపాడు. సౌతాఫ్రికా ఆశలను నెరవేర్చడమే కాదు.. విమర్శించిన వారే ఇప్పుడు తలలు వంచుకుంటున్నారు. మరో 4 నుంచి 6 ఏళ్ళ పాటు బవుమా గురించి మాట్లాడకుండా చేశాడు.

## టెస్ట్ కెప్టెన్ అవుతానని ముందే తెలిసినా మా నాన్నకు చెప్పలేదు: గిల్ ఎమోషనల్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ సంచలనం శుభమాన్ గిల్ కొత్త బాధ్యతలు స్వీకరించనున్నాడు. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టును ముందుకు తీసుకువెళ్ళడానికి సిద్ధమవుతున్నాడు. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్ తో భారత్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ మెగా సిరీస్ గిల్ కు అగ్ని పరీక్షగా మారింది. కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్ లోనూ గిల్ రాణించాల్సి ఉంది. ముఖ్యంగా ఇంగ్లాండ్ పిచ్ లపై గిల్ విఫలమవుతాడనే తీవ్ర విమర్శలు ఉన్నాయి. భారత టెస్ట్ కెప్టెన్సీ దక్కడం అత్యున్నత గౌరవం. 25 ఏళ్లకే కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న గిల్ భారత టెస్ట్ జట్టుకు ఓవరాల్ గా 37 వ కెప్టెన్. ఇంగ్లాండ్ సిరీస్ కు ముందు దినేష్ కార్తీక్ తో కలిసి ఒక ఇంటర్వ్యూలో గిల్ తన అనుభవాలను పంచుకున్నాడు. ఈ ఇంటర్వ్యూ లో ఫాదర్స్ డే సందర్భంగా గిల్ తన తండ్రి గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యాడు. స్కై స్పోర్ట్స్‌లో దినేష్ కార్తీక్‌తో జరిగిన సంభాషణలో గిల్ ఈ విధంగా అన్నాడు. "నిజాయితీగా చెప్పాలంటే, నేను భారత టెస్ట్ కెప్టెన్ అవుతానని నా తండ్రి కలలో ఊహించి ఉండకపోవచ్చు. నేను కూడా ఖచ్చితంగా అనుకోలేదు. మొదట్లో తనకు కెప్టెన్సీ ఇస్తారని తెలిసినా అధికారిక ప్రకటన వచ్చే వరకు నా తండ్రికి చెప్పకుండా రహస్యంగా ఉంచాను. నేను కెప్టెన్ అయిన తర్వాత నా తండ్రి నాకు ఫోన్ చేసి ఎమోషనల్ అయ్యాడు". అని గిల్ అన్నాడు.

జట్టులో ప్రతి ఒక్కరూ భద్రంగా, సంతోషంగా ఉండే సంస్కృతిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇండియా టెస్ట్ టీమ్ కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. మనం సాధించిన విజయాలు, ట్రోఫీలను పక్కనబెడితే జట్టులో అందరూ సురక్షితంగా, సంతోషంగా ఉండేలా టీమ్ సంస్కృతిని నిర్మించాలనుకుంటున్నా. మనం ఆడే మ్యాచ్‌లు, పోటీతత్వం, భిన్నమైన జట్ల వల్ల ఇది కాస్త కష్టమైన పనే అని తెలుసు. అయినా నేను అలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ప్రతి ప్లేయరు సురక్షితంగా ఉండే వాతావరణాన్ని కల్పించాలి. దానివల్ల ప్లేయర్లలో ఉండే శక్తి సామర్థ్యాలు భద్రంగా ఉంటాయని నేను భావిస్తున్నా. ఓ కెప్టెన్‌గా నేను చేయవలసిన ముఖ్యమైన పని కూడా ఇదే' అని గిల్ చెప్పుకొచ్చాడు. టెస్ట్ సిరీస్ లో భాగంగా లీడ్స్‌లోని హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి. 2021-22 చివరిసారిగా భారత్ ఇంగ్లాండ్ లో పర్యటించింది. ఈ సిరీస్ 2-2 తో సమంగా ముగిసింది. 2024 ప్రారంభంలో ఇంగ్లాండ్, భారత్ చివరిసారిగా టెస్ట్ సిరీస్ ఆడాయి. ఈ సిరీస్ ను భారత్ 4-1 తేడాతో గెలుచుకుంది.

## ఫోటో స్టోరి: ఫెదర్ క్వీన్ ఊర్వశి రౌతేలా



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది



బాలీవుడ్, టాలీవుడ్‌లో పరిచయం అవసరం లేని పేరు ఊర్వశి రౌతేలా. ఈ పంజాబీ బ్యూటీ ఓవైపు మెయిన్ స్ట్రీమ్ సినిమాలు చేస్తూనే, స్పెషల్ నంబర్లలోను నర్తిస్తోంది. ఇటీవల ఎన్బీకే సరసన -%దబిడి దిబిడి%-% పాటతో మరోసారి దేశవ్యాప్తంగా యూత్ ని ఆకర్షించింది. ప్రముఖ క్రికెటర్ పంథ్‌తో డేటింగ్ గొడవలతోను ఊర్వశి పేరు మార్మోగింది. క్రికెటర్ తో వివాదం తనను బాగా ఫేమస్ అయ్యేలా చేసంది. ఇక తానేం చేసినా తనను తాను సమర్థించుకుంటూ తెలివిగా ముందుకు సాగిపోతోంది ఈ పంజాబీ బ్యూటీ.

ఇటీవలే కేన్స్ - 2025 ఉత్సవాల్లోను ప్రత్యక్షమైన ఊర్వశి.. తనను ఫలానా హాలీవుడ్ స్టార్స్ మెచ్చుకున్నారని, క్వీన్ ఆఫ్ కేన్స్ అని పిలిచారని కామెంట్ చేసి దొరికిపోయింది. ఇక ఊర్వశిపై కామెంట్లు చేసేందుకు ఒక సెక్షన్ నెటిజనులు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. అందువల్ల నిరంతరం ఊర్వశి ట్రోలింగ్ కి గురవుతోంది. తాజాగా ఈ భామ స్టన్నింగ్ ఫోజ్ ఒకటి ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. వైట్ అండ్ వైట్ లుక్ లో ఊర్వశి నిజంగా స్టన్నర్ గా కనిపిస్తోంది. ఇది ఊలు, అందమైన ఫెదర్స్ తో ఎంతో భారీతనంతో డిజైన్ చేసిన లెహంగా. దీనికోసం పక్షుల ఫెదర్స్ ని ఉపయోగించుకున్న తీరు ఆకట్టుకుంది. ఊర్వశి ఈ కొత్త డిజైనర్ లుక్ లో చాలా ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఈ ఫోటోషూట్ ని షేర్ చేయడమే గాక దీనికి అందమైన క్యాప్షన్ ని ఇచ్చింది. మన ఆత్మలు దేనితో తయారు చేసినా.. అతడి హృదయం %డ% నా హృదయం ఒకటే! అని లవ్ సింబల్ ని షేర్ చేసింది. మొత్తానికి ఊర్వశి నిరంతరం తన ఉనికిని చాటుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు వైట్ అండ్ వైట్ ఫెదర్ లెహంగాలో ఎంతో ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది.



ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com